RNI NO. TELTEL/2022/83470 ● manasakshi.in

# మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



2లో

హైదరాబాద్ నుమాయిష్‌కు పోటెత్తిన సందర్శకులు




2లో

మేము సహకరించకుండా ఉండి ఉంటే.. ప్రధాని మోదీకి కేజ్రీవాల్ సూటి ప్రశ్న

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :110 | జనవరి 06 సోమవారం 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in

## ఢిల్లీకి డబ్బుల మూటలు పంపడం కాదు..రేవంత్‌ను వదలిపెట్టం



హైదరాబాద్: మోసానికి, నయ వంచనకు కాంగ్రెస్ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రస్తుత, రాష్ట్ర రాజకీయాలపై కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..మోసం,నయ వంచనకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అపహాస్యం చేస్తుంది. కేసీఆర్ చెప్పినట్టే కాంగ్రెస్ మోస పూరిత హామీలు ఇచ్చింది. సోనియా గాంధీ మాటగా రూ.15 వేల రూపాయలు రైతు భరోసా కింద ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కేసీఆర్ రైతు బంధుగా..రేవంత్‌రెడ్డి రాబందుగా వరంగల్ డిక్లరేషన్ కింద రాహుల్ గాంధీ స్వయంగా రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని ప్రకటించారు. ప్రభుత్వం రూ.12 వేలకు కుదించి రైతులకు తీరని ద్రోహం చేస్తోంది. దేశంలోనే కేసీఆర్ రైతుబంధుగా..రేవంత్‌రెడ్డి రాబందుగా మిగిలిపోతారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్ని విస్మరిస్తున్నారు. ఓడ దాటేంత వరకు ఓడ మల్లన ..ఓడ దాటగా బోడ మల్లన అన్నటుగా కాంగ్రెస్ ప్రభుత్వ నైజం మరోసారి బయట పడింది. సీఎం రేవంత్ రాష్ట్రాన్ని, ప్రభుత్వ ఉద్యోగులను కించ పరిచేలా, చిన్న చూపు చూసేలా మాట్లాడుతున్నారు. పథకాలు హామీల విషయంలో రేవంత్‌వి దివాలాకోరు మాటలు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ పరిస్థితే బాగలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదని రైతులను,మహిళలను ,ఓటర్లను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది.

## ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. హామీలు అమలు చేస్తున్నాం

మొగిలిచర్ల: అన్ని వర్గాల ప్రజలు పోరాడితేనే తెలంగాణ వచ్చిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్లపాటు మోసపోయామన్నారు. వరంగల్ జిల్లా మొగిలిచర్లలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి.. గత ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మర్చారని మండిపడ్డారు. "ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. రూ.2 లక్షలలోపు ఉన్న రైతు రుణాలను ఒకే విడతలో మాఫీ చేశాం. 3 నెలల్లోనే రైతులు ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేశాం. సాంకేతిక



కారణాలతో ఎవరికైనా వర్తించకపోతే వారికి కూడా రుణమాఫీ చేస్తాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు గ్రూప్-1 పరీక్ష నిర్వహించలేదు. కానీ, ఈ ప్రభుత్వం తొలి ఏడాదే 56 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రైతు భరోసాపై ఎంతో దుష్ప్రచారం చేశారు. ఈ నెల 26 నుంచి రైతు భరోసా నిధులు పంపిణీ చేస్తాం. సాగు చేస్తున్న భూమికే రైతు భరోసా ఇస్తాం" అని భట్టి విక్రమార్క తెలిపారు.



- న్యూయార్క్, టోక్యోలకు దీటుగా 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ
- జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపలేకపోతున్న తెలుగువారు
- తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు ప్రపంచంతో పోటీపడాలి
- హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు, వైఎస్ కృషి
- ప్రపంచ తెలుగు సమాఖ్య సమావేశాల ముగింపు సభలో సీఎం రేవంత్‌రెడ్డి

# తెలంగాణ ప్రగతికి విజన్ 2050

హైదరాబాద్: 'తెలంగాణ రైజింగ్' నినాదంతో రానున్న 25 ఏళ్ల అభివృద్ధి కోసం విజన్-2050 ప్రణాళిక రూపొందించామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. న్యూయార్క్, టోక్యో నగరాలతో పోటీపడేలా 30 వేల ఎకరాల్లో నాలుగో నగరాన్ని (ఫ్యూచర్ సిటీని) సాంకేతికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తెలుగు ప్రజలు విడివిడిగా పోటీపడటం కన్నా.. కలిసి అభివృద్ధి వైపు పయనిస్తే రెండు రాష్ట్రాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేశంలో హిందీ తర్వాత అత్యధిక ప్రజలు తెలుగు మాట్లాడుతున్నా... కోట్ల మంది వివిధ రాష్ట్రాలు, దేశాల్లో ఉన్నప్పటికీ జాతీయ రాజకీయాలపై ఆ స్థాయిలో ప్రభావం చూపలేకపోతున్నారని, దీనిపై కారణాలను విశ్లేషించుకోవాలని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక సమావేశాల ముగింపు సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. "మూడు దశాబ్దాల క్రితం ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలను ఎన్టీఆర్ ప్రారంభించారు. తెలుగు భాషను, తెలుగు ప్రజల ప్రాభవాన్ని ప్రపంచానికి చాటడంతో పాటు ప్రపంచం ముందు ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేశారు. మూడు, నాలుగు తరాలకు ముందు వివిధ దేశాలకు వలస వెళ్లినవారికి ఇక్కడివారితో బంధం, అనుబంధాలు సన్నగిల్లుతున్న సందర్భంలో అందర్నీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ మహాసభల్లాంటి కార్యక్రమాలు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగేందుకు ఉపయోగపడతాయి.

**దేశ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లుతోంది**

దేశానికి కంప్యూటర్‌ను రాజీవ్ గాంధీ పరిచయం చేస్తే.. ఐటీ రంగంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందేలా చంద్రబాబునాయుడు నిర్ణయాలు తీసుకున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి అవుటర్ రింగు రోడ్డు, ఎయిర్‌పోర్టులు నిర్మించడంతో పాటు ఐటీ, ఫార్మాల్లో పెట్టుబడులతో అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్లారు. ప్రస్తుతం తెలంగాణ ఆదాయంలో 65 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. కరోనా సమయంలో ప్రపంచానికి మనమే వ్యాక్సిన్ అందించడం గర్వకారణం. జాతీయ రాజకీయాల్లో నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ చూపించిన ప్రభావం, పోషించిన పాత్రను రెండో తరంలో వెంకటస్వామి, వెంకయ్యనాయుడు చూపించారు. మూడో తరంలో వైఎస్, బాబు చూపించారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్‌రెడ్డి ప్రభావశీలురుగా కొనసాగారు. ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లుతోంది. చట్టసభల్లో ఎవరైనా మాట్లాడతారా? అని ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**తెలుగులో ఉత్తర్వులు ఇచ్చేలా ప్రయత్నం**

తెలుగు భాష మనుగడకు ప్రమాదం ఏర్పడుతోందన్న ఆందోళన నెలకొన్న పరిస్థితుల్లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ తెలుగు సమాఖ్య సమావేశాలు మన బాధ్యతను గుర్తుచేశాయి. రాజకీయాలు, ఆర్థికం, సినిమా పరిశ్రమ... ఇలా ఏ రంగంలోనైనా రాణించేందుకు ఏదైనా నేర్చుకోండి. కానీ, మన భాషలోనే మాట్లాడుకుంటే భావ వ్యక్తీకరణలో లోపాలు తక్కువగా ఉంటాయని విశ్వసిస్తున్నా. రైతు రుణమాఫీ జీవోను తెలుగులోనే జారీ చేశాం. భవిష్యత్తులో మరిన్ని ఉత్తర్వులు తెలుగులో ఇచ్చేలా ప్రయత్నిస్తున్నాం. న్యాయస్థానాలు తెలుగులో తీర్పులు ఇచ్చే పరిస్థితులు వస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుంది. మహాసభల్లో వచ్చిన సూచనలపై విద్యాకమిషన్‌కు ఆదేశాలు జారీ చేసి.. ఆచరణయోగ్యమైన అంశాల అమలు అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

**తెలంగాణలో పరిశ్రమలు పెట్టాలి..**

హైదరాబాద్‌ను కులీకుతుబ్‌షా.. సికింద్రాబాద్‌ను నిజాం, బ్రిటిషర్లు... సైబరాబాద్‌ను చంద్రబాబునాయుడు, రాజశేఖరరెడ్డి నిర్మించారు. నాలుగో నగరం ఫ్యూచర్ సిటీని 30 వేల ఎకరాల్లో నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.



2లో

## ఏడాదిలో 55,143 ఉద్యోగాలు.. ఇది దేశంలోనే రికార్డు

వెనకబడిన రాష్ట్రమైన బిహార్ నుంచి అత్యధికంగా ఐఏఎస్‌లు వస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## మద్దతు ధరలకు చట్టబద్ధత కోసం ఇతర రాష్ట్రాల రైతులూ ఉద్యమించాలి



**కనీస మద్దతు ధర (ఎంఆర్‌పీ)కు చట్టబద్ధత సాధించడానికి అన్ని రాష్ట్రాల రైతు సంఘాలు పోరాటం చేయాలని నిరవధిక నిరాహార దీక్షలో ఉన్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పిలుపునిచ్చారు.**

**'కిసాన్ మహా పంచాయత్'లో దల్లేవాల్ పిలుపు**

**పంజాబ్‌లోని సంగ్రూర్ జిల్లా ఖనౌరీ సరిహద్దులో 'కిసాన్ మహా పంచాయత్'లో మాట్లాడుతున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్**

చండీగఢ్: కనీస మద్దతు ధర (ఎంఆర్‌పీ)కు చట్టబద్ధత సాధించడానికి అన్ని రాష్ట్రాల రైతు సంఘాలు పోరాటం చేయాలని నిరవధిక నిరాహార దీక్షలో ఉన్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పిలుపునిచ్చారు. పంటలకు ఎంఆర్‌పీ అనేది పంజాబ్‌కు మాత్రమే కాకుండా యావద్దేశానికీ అవసరమే అన్నారు. ఇది కేవలం పంజాబ్ చేస్తున్న పోరాటం కాదని, దేశం యావత్తూ నిర్వహిస్తున్న సంగ్రామమన్న సందేశం కేంద్ర ప్రభుత్వానికి చేరేలా పనిచేయాలని ఆయన ఇతర రాష్ట్రాల రైతు సంఘాలను కోరారు. ఖనౌరీ సరిహద్దులో శనివారం 'కిసాన్ మహా పంచాయత్'ను ఉద్దేశించి ప్రసంగించారు. రైతుల ప్రయోజనం కన్నా తన ప్రాణం ముఖ్యం కాదన్నారు. 70 ఏళ్ల దల్లేవాల్ స్ట్రెచర్‌పై పడుకొని ఉన్న స్థితిలో వేదికపై నుంచి 11 నిమిషాలు ప్రసంగించారు. ఆయన చేపట్టిన నిరవధిక నిరశన శనివారం నాటికి 40 రోజులకు చేరింది.

**ముగ్గురు మహిళా రైతుల మృతి**

రైతు ఉద్యమకారుల్ని తీసుకొస్తున్న ఒక బస్సు ప్రమాదానికి గురి కావడంతో ముగ్గురు మహిళా రైతులు మృతి చెందారు. దట్టమైన పొగమంచు కారణంగా పంజాబ్‌లోని బర్నాలా వద్ద శనివారం జరిగిన ఈ ప్రమాదంలో మరో 30 మంది గాయపడ్డారు.

**కదం తొక్కిన కర్షకలోకం**

వీరంతా పంటలకు కనీస మద్దతు ధర కోరుతూ పంజాబ్‌లోని ఖనౌరీ సరిహద్దులో శనివారం జరిగిన 'కిసాన్ మహా పంచాయత్'కు పోటెత్తిన రైతులు.

## సీఎంఆర్ కళాశాల ఘటనలో ఇద్దరి అరెస్ట్..!

**హైదరాబాద్, మన సాక్షి :**




సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల మహిళా హాస్టల్లో స్నానాల గది వెంటిలేటర్ నుంచి వీడియోలు తీసారంటూ వచ్చిన ఆరోపణల్లో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటనపై ఐటి క్యాంపస్ విద్యార్థినిలు ఆందోళన దిగిన విషయం తెలిసిందే. కాగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు యు ఎస్ 77, 125, 49, 239 బి ఎం ఎస్, సెక్షన్ 11, 12, 16, 17 కింద కేసు నమోదు చేశారు. కళాశాల చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి తో పాటు ఏడుగురిని నీతితులుగా చేర్చిన విషయం తెలిసిందే. ఏ 1 నందకిషోర్ కుమార్, ఎ2 గోవింద్ కుమార్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో ఎ3 గా ధనలక్ష్మి, ఏ 4 గా అల్లం ప్రీతి రెడ్డి, ఏ 5గా ప్రిన్సిపల్ అనంత నారాయణ, ఎ6 గా కాలేజీ డైరెక్టర్ ముదిరెడ్డి జగన్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# ఏడాదిలో 55,143 ఉద్యోగాలు.. ఇది దేశంలోనే రికార్డు: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: వెనుకబడిన రాష్ట్రమైన బిహార్ నుంచి అత్యధికంగా ఐఏఎస్‌లు వస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అక్కడ ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లే ఎక్కువ మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సివిల్స్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించి.. ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించారు. ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ నుంచి సివిల్స్ అభ్యర్థులకు సాయం చేస్తున్నట్లు తెలిపారు. బిహార్‌ను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు చెప్పారు. దీన్ని ఆర్థిక సాయంగా కాకుండా ప్రోత్సాహకంగా భావించాలన్నారు. వీరంతా సివిల్స్‌లో విజయం సాధించి తెలంగాణకే రావాలని ఆకాంక్షించారు. "తెలంగాణ అధికారులు కేంద్రంలో ఉన్నా రాష్ట్రం కోసం కృషి చేయాలి. మా ప్రభుత్వం వచ్చాక ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చాం.

ఇది దేశంలోనే రికార్డు. పదేళ్లలో పేరుకుపోయిన ఖాళీలను భర్తీ చేస్తూ ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తున్నాం. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలబడింది. గతంలో ఎన్నడూ 563 గ్రూప్ 1 ఉద్యోగాలు ఇవ్వలేదు. 14 ఏళ్లుగా వీటి నియామకాలు చేపట్టలేదు. ఇన్ని ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేక అడ్డుకునే కుట్ర చేశారు. గ్రూప్ 1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం. ఈ విషయంలో కోర్టులు ప్రభుత్వానికి అండగా నిలిచాయి. మార్చి 31 లోపు ఈ నియామకాలు పూర్తి చేస్తాం." అని రేవంత్‌రెడ్డి తెలిపారు.



## హైదరాబాద్ నుమాయిష్‌కు పోటెత్తిన సందర్శకులు

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ప్రారంభమైన అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) ఆదివారం సందర్శకులు భారీగా తరలివచ్చారు.

హైదరాబాద్: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ప్రారంభమైన అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్)కు ఆదివారం సందర్శకులు భారీగా తరలివచ్చారు. వందల సంఖ్యలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో తమకు అవసరమైన వస్తువుల్ని కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. కుటుంబ సమేతంగా నగరం నలు మూలల నుంచి ప్రజలు ఎగ్జిబిషన్ చూసేందుకు వస్తున్నారు. సాయంత్రం వేళ ఎగ్జిబిషన్ మైదానం చుట్టుపక్కల ప్రాంతాల్లో రోడ్లన్నీ సందర్శకులతో రద్దీగా కనిపించాయి.ఏటా కొత్త ఏడాది ప్రారంభంలో నగరవాసులను పలకరించే నుమాయిష్ రెండు రోజుల కిందట మొదలైంది. బయట మార్కెట్లో అంత సులువుగా దొరకని ఎన్నో భిన్న, విభిన్నమైన వస్తువులు ఇక్కడ లభ్యం కావడంతో నగర ప్రజలు తమకి ఇష్టమైన వాటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. రోజువారీ వినియోగించే వస్తువులతో పాటు గృహాలంకరణ సామాగ్రి, కాస్మొటిక్స్, ఫుట్ వేర్, ఆభరణాలు, వంట సామగ్రి, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫర్నిచర్, దుస్తులు, బ్యాగులు, కలంకారి వస్తువులు, హస్తకళలు, నేత చీరలు, స్టేషనరీతో పాటు వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు.

## మేము సహకరించకుండా ఉండి ఉంటే.. ప్రధాని మోదీకి కేజ్రీవాల్ సూటి ప్రశ్న



ఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోభాగంగా అధికార ఆప్, ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీజేపీల మధ్య మాటల యుద్ధం మరింత హీట్‌ను పెంచుతోంది. ఢిల్లీ బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని భుజానకెత్తుకున్న ప్రధాని నరేంద్ర మోదీ. ఆప్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. అదే సమయంలో ఆప్ కూడా మోదీ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తోంది. ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ ఆర్ఆర్‌టీఎస్ కారిడార్‌లో 13 కిలోమీటర్ల అదనపు సెక్షన్‌ను ప్రారంభించారు. అనంతరం మోదీ ప్రసంగించారు. 'ఆప్ ప్రభుత్వం 10 ఏళ్లను వృధా చేసింది. భారత్ ఆకాంక్షలు నెరవేరాలంటే ఢిల్లీ అభివృద్ధి అవసరం.అది బీజేపీతోనే సాధ్యం. ఢిల్లీ ప్రజలకు ఆపద స్పష్టంగా ఉంది. అందుకే ఇక్కడ మోదీ.. మోదీ అనే పేరు మాత్రమే ప్రతిధ్వనిస్తుంది. 'ఆప్దా నహీ సాహేంగే, బాదల్ కే రహేంగే'(మేం ఆపదను సహించం..మార్పు తీసుకొస్తాం)'అని వ్యాఖ్యానించారుదీనికి ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ కూడా తీవ్రంగానే స్పందించారు. ' మీకు ఎప్పుడూ ఆప్‌ను తిట్టడమే పని. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని తిడుతున్నారంటే మీరు ఢిల్లీ ప్రజల్ని కూడా తిడతున్నట్లే. ఢిల్లీ ప్రజలు ఈ విషయాన్ని గమనించండి. ఈరోజు మీరు ప్రారంభించిన ఆర్ఆర్‌టీఎస్ కారిడార్ మేము ఎప్పుడూ వ్యతిరేకించలేదు. ఢిల్లీ ప్రజల కోసం ఏ మంచి పని అయినా స్వాగతిస్తాం. మీరుప్రారంభించిన ప్రాజెక్టులో మా సహకారం ఉంది. అటు కేంద్రం, ఇటు మా ప్రభుత్వం సహకారం వల్ల అది ఈ రోజు మీరు ప్రారంభించకలిగారు. మేము ప్రజల కోసమే పని చేస్తామనేది మీరు ప్రారంభించిన ప్రాజెక్టే ఉదాహరణ. మీరు మా నాయకుల్ని వేధింపులకు గురి చేస్తున్నా మీరు చేపట్టే ఏ ప్రాజెక్ట్‌కు మేము అడ్డుచెప్పలేదు. మేము మీకు సహకారం అందించకపోతే ఆర్ఆర్‌టీఎస్ కారిడార్ ను మీరు ప్రారంభించేవారా? అది మాకు ఢిల్లీ ప్రజల పట్ల ఉన్న నిబద్ధత. మేము దేన్నీ సమస్యగా మార్చలేదు. ప్రజల కోసం పని చేయడమే మాకు తెలిసిన రాజకీయం' అని కేజ్రీవాల్ బదులిచ్చారు.' నేటి మీ ప్రసంగం 38 నిమిషాలు పాటు సాగితే.. అందులో 29 నిమిషాల పాటు ఢిల్లీ ప్రజలు ఎన్నుకున్న మా ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. మీ వ్యాఖ్యల్ని చూసి నేను చింతిస్తున్నా. ఈరోజు మీరు ప్రారంభించిన ప్రాజెక్ట్‌ను 2020లో ఇచ్చిన హామీకే మేరకే అమలు చేశారు. ఇందులో మా సహకారం మీకు పూర్తిగా లభించింది కాబట్టే అది జరిగింది' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు.అంతకుముందు ఆర్ఆర్‌టీఎస్ కారిడార్‌ను ప్రారంభించిన క్రమంలో మోదీ మాట్లాడుతూ.. ఆప్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 'మీరు కేజ్రీవాల్ ఇల్లును చూశారా? తన నివాసం కోసం కళ్లు బైర్లు కమ్మేలా భారీ మొత్తంలో వెచ్చించారు. మోదీ తన కోసం షీష్ మహల్‌ని నిర్మించుకోవచ్చు. కానీ ఢిల్లీ ప్రజలకు ఇళ్లు నిర్మించేందుకే మా తొలి ప్రాధాన్యం.దేశం బీజేపీపై నమ్మకాన్ని చూపుతోంది. ఈశాన్యలో, ఒడిశాలో కమలం వికసించింది. హర్యానాలో మూడోసారి బీజేపీని ఎన్నుకుంది. మహారాష్ట్రలో బీజేపీ ఘనవిజయం సాధించింది. కాబట్టి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కమలం వికసిస్తుందని నేను నమ్ముతున్నాను. అందుకే ఢిల్లీ ఉజ్వల భవిష్యత్తు కోసం బీజేపీకి అవకాశం ఇవ్వాలని ఢిల్లీ ప్రజలకు నేను విజ్ఞప్తి చేస్తున్నారు. ఢిల్లీని అభివృద్ధి చేసేది బీజేపీయే. ఇప్పుడు ఢిల్లీలో 'ఆప్దా నహీ సాహేంగే, బాదల్ కే రహేంగే' అనే నినాదం మాత్రమే వినిపిస్తోంది. ఢిల్లీ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, అది బీజేపీతో సాధ్యమనే నమ్మకంతో ఉన్నారు' అని మోదీ తనదైన శైలిలో ప్రసంగించారు.




# ప్రధాని తరపున అజ్మేర్ దర్గాలో చాదర్ సమర్పణ

జైపూర్: కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు శనివారం రాజస్థాన్‌లోని అజ్మేర్ దర్గాలో ప్రధాని మోదీ తరపున చాదర్‌ను సమర్పించారు. 'గరీబ్ నవాబ్'గా పేరున్న సూఫీ సన్యాసి ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ వర్ధంతి సందర్భంగా నిర్వహించే ఉర్సుకు ప్రధాని మోదీ ప్రతి ఏడాది చాదర్ సమర్పిస్తున్నారు. ఈ సందర్భంగా రిజిజు మాట్లాడుతూ... "భారత్, ప్రపంచశాంతి కోసం దేశంలోని ప్రతి వర్గం, మతం ఏకమవ్వాలి" అని ప్రధాని సందేశం పంపించారన్నారు. అనంతరం దర్గాపై 'గరీబ్ నవాబ్' అనే పేరిట రూపొందించిన యాప్‌ను ఆవిష్కరించారు. అయితే, ఈ దర్గాను శివాలయంపై నిర్మించారని, దీనిపై విచారణ చేయాలని హిందూసేన తరపున స్థానిక కోర్టులో గత ఏడాది నవంబరులో పిటిషన్ దాఖలవగా... దర్గా కమిటీకి కోర్టు నోటీసులు పంపింది. దీనిపై విలేకరులు రిజిజును ప్రశ్నించగా... తాను చాదర్ సమర్పించడానికి మాత్రమే వచ్చానంటూ బదలిచ్చారు. ఇదే విషయమై హైదరాబాద్‌లో ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ విలేకరులతో మాట్లాడుతూ... "దర్గాకు ప్రధాని చాదర్ పంపిస్తే ఒరిగేదేమీ లేదు. మసీదులు, దర్గాల ఉనికిని వివాదం చేస్తూ కోర్టుల్లో భాజపా, ఆర్ఎస్ఎస్‌లు వేస్తున్న కేసులపై చర్యలు తీసుకోవాలి. భాజపా పాలిత ఉత్తర్‌ప్రదేశ్‌లోనే ఏడు మసీదులపై కేసులు వేశారు. ప్రధాని తలచుకుంటే ఇవన్నీ ఆగిపోతాయి" అని స్పష్టంచేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తన తరపున, పార్టీ తరపున అజ్మేర్ దర్గాకు చాదర్ పంపించారు.

## ఎంపీ డీకే అరుణ మాస్ వార్నింగ్



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా కింద అన్నదాతలకు కేవలం రూ.12 వేలు మాత్రం ఇస్తామని ప్రకటించడటంపై నిప్పులు చెరిగారు. మాట మార్చేసిన సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భేషరతుగా క్షమాపణ చెప్పి.. ముక్కు నేలకు రాసి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే.. మిస్టర్ రేవంత్ రెడ్డి ఖబడ్దార్ జాగ్రత్త అంటూ మాస్ లెవల్లో వార్నింగ్ ఇవ్వటం ఇప్పుడు సర్వాత్రా చర్చనీయాంశంగా మారింది.

మిస్టర్ రేవంత్ రెడ్డి.. ఖబడ్దార్ జాగ్రత్త.. చేతగాకపోతే ముక్కు నేలకురాసి దిగిపో.. అంటూ బీజేపీ ఎంపీ డీకే అరుణ మాస్ వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ డీకే అరుణ.. సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. రైతులను మోసం చేస్తాం, హామీలు మమ అనిపిస్తమంటే.. అడ్డగోలు నిర్ణయాలు తీసుకుంటాము అంటే ఊరుకునేది లేదంటూ డీకే అరుణ హెచ్చరించారు. రైతు భరోసా పేరుతో రైతులను సీఎం రేవంత్ రెడ్డి నిండా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఊదరగొట్టి ఇప్పుడెందుకు రూ.12వేలే ఇస్తామంటున్నారని డీకే అరుణ ప్రశ్నించారు.

రాష్ట్రం అప్పుల పాలైంది కాబట్టి ఇప్పుడు అమలు చేయలేం అంటున్నారని గుర్తుచేసిన అరుణ.. ఎన్నికలకు ముందు ఈ హామీ ఇచ్చేటప్పుడు రాష్ట్రం అప్పుల పాలయిందని ఈ సీఎంకు తెలియదా అని నిలదీశారు. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అప్పుడు రూ.15 వేలు ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పుడు రూ.12 వేలే ఇస్తామని ప్రకటించడం రైతులను నిట్టనిలువునా మోసం చేసినట్లు కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

డిసెంబర్ 9వ తేదీనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పారని.. ఏడాది దాటినా అమలు చేయలేకపోయారని అరుణ తెలిపారు. రైతు భరోసా విషయంలో మాట తప్పినందుకు రైతులకు సీఎం రేవంత్ రెడ్డి రైతులకు,.. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదని ఆనాడు తెలియదా.. అని ప్రశ్నించారు. కుర్చీ కోసమే అబద్ధాలు ప్రచారం చేస్తుందని బీజేపీ ఆనాడే చెప్పిందని గుర్తు చేశారు. రైతు భరోసా ఎంత మందికి ఇస్తారో కూడా అనుమానమేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామన్న భయానికే ఈ ప్రకటన చేశారని అరుణ ఆరోపించారు.

కాంగ్రెస్ మీద వ్యతిరేకత పెరుగుతోందన్న ఇంటెలిజెన్స్ నివేదిక మేరకే ఈ ప్రకటన చేశారని అరుణ ఆరోపించారు. రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చారని.. దాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిపైనే ఉందన్నారు. ముక్కు నేలకు రాసి రైతులకు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు క్షమాపణ చెప్పాలన్నారు. ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చే వరకు వదిలేదే లేదన్నారు. మరోవైపు.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరెలా పెడతారని అరుణ ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టులో జైపాల్ రెడ్డి పాత్ర ఏముందో చెప్పాలన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టుల కోసం కొట్లాడింది తన నాన్న చిట్టెం నర్సిరెడ్డి అని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఆయన పడిన ఆవేదన తనకింకా గుర్తుందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డితోనే తన పార్లమెంటు నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని చిట్టెం నర్సిరెడ్డి ఆరోజే చెప్పారని గుర్తుచేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఆనాడు టీడీపీలో ఉంది వ్యతిరేకించింది ఇదే రేవంత్ రెడ్డి కదా అంటూ గుర్తు చేశారు. ఏం అర్హత ఉందని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకి జైపాల్ రెడ్డి పేరు పెడతారో రేవంత్ చెప్పాలన్నారు. పాలమూరు జిల్లా అభివృద్ధిలో జైపాల్ రెడ్డి పాత్ర ఏముందని దానికి ఆయన పేరు పెడతారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఎందుకు వచ్చింది..? పాలమూరుకు ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, సీనియర్ మంత్రులు ఈ అంశంపై పునరాలోచన చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పీఎం అవాస్ యోజన కింద నిధులు వస్తుంటే... వాటికి ఇందిరమ్మ ఇల్లు అని ఎలా పేరు పెడతారని అరుణ ప్రశ్నించారు. కావాలంటే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం నిధులతో ఇల్లు ప్రత్యేకంగా కట్టాలని.. ఇందిరమ్మ ఇండ్ల సెపరేట్‌గా కట్టాలన్నారు. పాలన చేతగాక తప్పించుకుంటే వదులుతామా..? అంటు నిప్పులు చెరిగారు."అసలు స్టేట్ లో ఏం జరుగుతోంది..? కాలేజీలు, హాస్టళ్లలో ఏం జరుగుతుంది. విద్యార్థినిలకు భద్రత లేకుండా పోయింది. ఆడపిల్లల బాత్రూంలలోకి కెమెరాలు ఎలా వస్తున్నాయి. ఇలాంటి ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఏమైనా ఆలోచన చేసిందా ఈ ప్రభుత్వం. చెప్పేవి నీతులు.. సోషల్ మీడియాలో బూతులా..? ప్రశ్నిస్తే వారి పనికిమాలిన సోషల్ మీడియాలో బూతులు తిట్టిస్తావా.

## రైతుల్లో భరోసా అనుమానాలు..!

తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ మరో కొత్త పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైంది. జనవరి 26 నుంచి రైతు భరోసాతో పాటు భూమిలేని రైతు కూలీలకు కూడా సంవత్సరానికి రూ.12 వేలు ఆర్థిక సాయం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించగా.. ప్రస్తుతం ఇది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో అమలు చేయనున్న ఈ కొత్త పథకానికి లబ్దిదారులను ఎలా గుర్తిస్తారు.. ఏ ప్రాతిపదికన అమలు చేస్తారన్నది సర్వత్ర చర్చ నడుస్తోంది.

తెలంగాణలో మరో కొత్త పథకాన్ని ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వగా.. అందుకు సంబంధించి ఇప్పుడు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. జనవరి 04న జరిగిన కేబినెట్ భేటీలో ప్రధానంగా మూడు హామీలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందులో భాగంగా.. రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకం ఒకటి కాగా.. కొత్త రేషన్ కార్డుల జారీ మరొకటి. ఈ రెండింటితో పాటు భూమిలేని రైతు కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం కూడా ఇవ్వనున్నట్టు ప్రకటించారు. ఈ మూడు పథకాలు జనవరి 26వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్టు వెల్లడించారు.



భూమిలేని వ్యవసాయ రైతు కుటుంబాలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గతంలో తాను పాదయాత్ర చేసిన సమయంలో కౌలు రైతుల కష్టాలు తన దృష్టికి వచ్చాయని, అందుకే భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా ఏడాదికి 12,000 రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టుగా తెలిపారు. ఈ పథకానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అని నామకరణం చేసినట్టుగా రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇదంతా బాగానే ఉంది కానీ.. అసలు ఈ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఏ విధంగా ఇస్తారు? ఏ ప్రాతిపదికన రైతు కూలీలను గుర్తిస్తారు? కేవలం రైతు కూలీలకే ఇస్తారా.. కౌలు రైతులకు కూడా ఇస్తారా..? ఈ మొత్తాన్ని నెలకు ఇంతా అని ఇస్తారా.. ఒకేసారి మొత్తం అకౌంట్‌లో వేస్తారా..? ఇలా రకరకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపైనే సర్వత్రా చర్చ నడుస్తోంది.

భూములు ఉన్న రైతులు కొందరు వ్యవసాయం చేయలేక కౌలుకిస్తుంటారు. మరి ఆ కౌలు చేసే రైతులకు ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం ఇస్తే.. మరి అసలు భూములున్న రైతులకు రైతుభరోసా ఇస్తుందా ఇవ్వదా అన్నది ఇప్పుడు ప్రజల్లో నెలకొన్న ప్రధాన డౌటనుమానం. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన.. కౌలు రైతులకు సంతోషాన్ని కలిగిస్తుండగా కౌలుకు భూములిచ్చిన రైతులకు మాత్రం ఆందోళన కలిగిస్తోంది.

ఒకవేళ భూములు ఉన్న రైతులకు, భూమి లేకుండా వ్యవసాయం చేసే రైతులకు 12 వేల రూపాయలు ఇస్తే, ఈ పథకాలను మరికొంతమంది దుర్వినియోగం చేసే అవకాశం ఉంటుందన్న వాదన కూడా వినిపిస్తోంది. కౌలు రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలంటే ఆ రైతు ఏ పొలంలో వ్యవసాయం చేస్తున్నారు..? దాని తాలూకా కౌలు పత్రాన్ని తీసుకోవాల్సి వస్తుందా.. ఒకవేళ అది సదరు రైతు ఇస్తే ఆ రైతుకు రైతు భరోసా వచ్చే అవకాశం ఉండదు.. మరి అలాంటప్పుడు కౌలు రైతులకు భూమి ఉన్న రైతులు సహకరించే పరిస్థితి ఉంటుందా అన్న చర్చ కూడా జరుగుతోంది. అసలు సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం ఆచరణ సాధ్యమైనదేనా అన్నది ప్రస్తుతం జోరుగా చర్చ నడుస్తోంది.

# సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించాలి

## విలేకరుల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ, జనవరి 05, మన సాక్షి:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కార్యకర్తలు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి రైతు ఆత్మీయ భరోసా కింద 12 వేలు, భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా ఏటా ₹12 వేలు, రేషన్ కార్డు లేని నిరుపేదలకు రేషన్ కార్డులు అందిస్తామని ప్రభుత్వ ప్రకటించిందని తెలిపారు. రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని కానీ 12 వేలు ఇస్తామనడం సరికాదు అన్నారు. ఇప్పుడు ఇచ్చే మాటలు ప్రకారమైన కచ్చితంగా జనవరి 26 నుండి అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ పథకాల అమలు కోసం షరతులు పెట్టకూడదని ఎలాంటి కోతలు లేకుండా అందరికీ పథకాలు అందే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా గతంలో పెండింగ్లో ఉన్న రుణమాఫీ కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వాల్సిన బోనస్ కూడా వారి ఖాతాలో జమ చేయాలని కోరారు. ఎంతోమంది పేదలు ఇళ్లస్థలాలు, ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే వీరందరికీ సొంత ఇంటి కల నెరవేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థలో ఉన్నాయని, వాటిని వెంటనే మరమ్మతులు చేసి, అక్కడ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలను గుర్తించి వెంటనే వారికి పంపిణీ చేయాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వివక్ష చూపకూడదని పార్టీలకతీతంగా, నిష్పక్షపాతంగా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. మహిళలకు 2500 ఇవ్వాలని, బస్సుల సంఖ్య పెంచాలని, పెన్షన్ కూడా నాలుగు వేలకు పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పేదలకు అన్యాయం చేస్తే ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, రేమిడాల పరశురాములు, రొండి శ్రీనివాస్,చౌగాని సీతారాములు, భవాండ్ల పాండు, జాతంగి సైదులు, కోడి రెక్క మల్లయ్య, పిల్లుట్ల సైదులు, శ్రీనివాస్ రెడ్డి, చౌగాని వెంకన్న, కోటిరెడ్డి, రామకృష్ణ, సైదులు, లింగయ్య, రాంరెడ్డి, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో ఓ వ్యక్తి దారుణ హత్య

శేరిలింగంపల్లి జనవరి 05 మన సాక్షి



మియాపూర్ లో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మియాపూర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ లోని హఫీజ్ పెట్ లో చోటు చేసుకుంది ఈ ఘటన. శనివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఉన్నాయి.హఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ లో శనివారం అర్ధ రాత్రి వ్యక్తి పై సిమెంట్ ఇటుకలతో తల పై మొది హత్య చేసినట్లు తెలిపారు పోలీసులు.స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.హత్య కు గురైన వ్యక్తి వయసు సుమారుగా 30-35 సంవత్సరాలు ఉంటాయన్న తెలిపారు పోలీసులు.క్లూస్ టీం తో వివరాలు సేకరించి నిందితుల కోసం గాలిస్తున్నారు పోలీసులు. హత్యకు గల కారణాలు వంటి ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లాలో 30 పోలీసు యాక్ట్ అమలు.
## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట టౌన్, జనవరి 05 మనసాక్షి :-



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( జనవరి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ. యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, వివిధ సంఘాలు ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని ఎస్పీ తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా ధర్నాలు సభలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ హెచ్చరించారు.

## మద్యం సేవించి వాహనాలు
## నడపరాదు. పి ఎస్ ఐ. గాయత్రి



నారాయణపేట టౌన్, జనవరి 05 మనసాక్షి :-

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో పి ఎస్ ఐ. గాయత్రి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఆదివారం పట్టణ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా శిక్షణ ఎస్సై గాయత్రి మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ. ఆంజనేయులు, పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

### సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి.




నారాయణపేట టౌన్, జనవరి 05 మనసాక్షి :-

నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్ దగ్గర సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన 25వ రోజు కు చేరుకుంది. ఆదివారం సమగ్ర శిక్ష ఉద్యోగులతో పాటు వారి పిల్లలు కూడా తమ నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధిస్తే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వ్యవస్థ ఉండదని అందరిని పర్మినెంట్ చేస్తామన్న టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటిం చరన్నారు. తెలంగాణకు 10సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పరిపాలించిన కేసీఆర్ పట్టించుకోలేదన్నారు.ప్రజాపాలన అంటున్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయిన వీరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును కూడా పాలకులు అపహస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగులను చర్చలకు పిలవాలనీ,వారిని విద్యశాఖలో విలీనం చేసి వారిని తక్షణమే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే రాజ్యాంగ పరిరక్షణ

### కేఎన్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్

మిర్యాలగూడ, జనవరి 05, మన సాక్షి:



ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం లేకుండా ప్రభుత్వాలు గానీ పాలకులు గానీ రాజ్యాంగం పట్ల విధేయత కలిగి ఉండలేరని కుల నిర్మూలన పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్ అన్నారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక, ప్రోగ్రెసివ్, సమూహ రైటర్స్ ఫోరం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సామాజికవేత్త డాక్టర్ రాజు అధ్యక్షతన 75 ఏళ్ల భారత రాజ్యాంగం సవాళ్లు అనే అంశంపై చర్చా వేదిక ఆదివారం స్థానిక మిర్యాలగూడలోని బీసీ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా కేఎన్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అభినవ్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అర్థం చేసుకునే విధానంలో మనిషి మనిషికి తేడాలు ఉన్నాయని సరైన విధానంలో ఆలోచించినట్లయితే రాజ్యాంగం అందరికీ సమన్యాయాన్ని కల్పించిందని అన్నారు. జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు పోస్టులు పెడుతున్నారని రాజ్యాంగాన్ని చదివి అర్థం చేసుకున్నట్లయితే రాజ్యాంగ విలువలు తెలుస్తాయని సరైన అవగాహన లేకుండా పోస్టులు పెట్టడం తగదని అన్నారు. విద్యావంతుల వేదిక అంబటి నాగయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి పార్లమెంటుకు సమర్పించేటప్పుడు భారతదేశ ప్రజలమైన మేము తమకు తాముగా ఈ రాజ్యాంగాన్ని సమర్పించుకుంటున్నాము అని అనడంలోనే ప్రజాస్వామ్యం నిమిడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సమూహ రైటర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ, కుల వివక్షత పోరాట సమితి నాయకులు రెమడాల పరశురాం, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ జై కొండల్ రెడ్డి,కోల శ్రీనివాస్, డిటిఎఫ్ గణేష్, మైనార్టీ నాయకులు మౌజం హుస్సేన్, డాక్టర్ సాహితీ, అరుణ, సుజాత, హరికృష్ణ పాల్గొన్నారు.

## భావితరాలు గుర్తించేలా ప్రభుత్వ నిర్ణయం

### టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్

రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు జనవరి 05మనసాక్షి:

కల్వకుర్తి ఉత్తమ పార్లమెంటు రియన్ స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి పేరును నాలుగు జిల్లాలను పూర్తి స్థాయిలో సస్య శ్యామలను చేసి వ్యవసాయ రంగంలో త్రాగునీరు సమస్యను తీర్చే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా ప్రాజెక్టు మన ప్రాంతానికి చెందిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధకుడు ప్రజా స్వామ్య వాదిగా లౌకిక వాదిగా ప్రజల మనిషి గా పిలువబడే కాంగ్రెస్ నాయకుడు సూదిని జైపాల్ రెడ్డిని వచ్చేతరం భవితరాలు గుర్తించే విధంగా సూదిని జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ ఏకగ్రీవ తీర్మానం చేయడం సంతోషించ దగ్గ విషయం ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వ నికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులకు ఏమ్మెల్యే లకు కాంగ్రెస్ పార్టీ తరపున కల్వకుర్తి ప్రజానీకం తరుపున సూదిని జైపాల్ రెడ్డి అభిమానుల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో హిర సింగ్ నాయక్,లు ఉన్నారు.

## మంత్రి చొరవతో గ్రామాభివృద్ధికి ప్రణాళికలు



నేలకొండపల్లి, జనవరి 5 మన సాక్షి

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చోరతో గ్రామాన్ని అన్ని విధాలు గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించనున్నట్లు రాజేశ్వరపురం మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం పంచాయతీలో మంజూరైన సీసీ రహదారుల ఏర్పాటు పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మంత్రి గ్రామం పై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా పంచాయతీ అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దండా సతీష్, పగిళ్ల పృధ్వీ, రవి, బీసు వీరయ్య, దండా నరసింహారావు, సొందు, వీరయ్య. వీరబాబు, కనకయ్య, దండా నవీన్, దండా జనార్ధన్, యడవల్లి హనుమంతు, గడ్డమీది వెంకన్న, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు ,జనవరి 05 మనసాక్షి:

ఆమనగల్లు మున్సిపాలిటీ లోని విద్యానగర్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు అధ్యక్షుడు ఎంఏ పాషా ఆధ్వర్యంలో ఆదివారం కాలనీ అభివృద్ధి గురించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని కలవడం జరిగింది. కాలనీలో లో కరెంట్ లో-ఓల్టేజ్ సమస్య చాల తీవ్రంగా ఉండటం చేత బోర్ మోటార్లు ఇతర గృహో పకరణాలు తరచూ కాలిపోతున్నాయి. కావున రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కాలనీలో తీవ్ర నీటి సమస్య ఉన్నందున కృష్ణ వాటర్ పైప్ లైన్ త్వరి తగతిన ఏర్పాటు చేయాలని ఓవర్ హెడ్ ట్యాంక్ సిసి రోడ్లు వీధి దీపాలు అండర్ గ్రౌండ్ మురుగు కాలువలు చెత్త డంపింగ్ యార్డ్ కమ్యూనిటీ హాల్ కోసం స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఈ మౌలిక వసతులను కల్పించాల్సిందిగా కాలనీ వాసులు కోరడం జరిగింది.ఈ వినతి పత్రం అందించిన వారిలో పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్,సెక్రటరీ జంగయ్య, కార్యవర్గ సభ్యులు అల్లాజీ గౌడ్,గుజ్జరి నర్సింహా, విడియాల రమేష్,లు పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా వెంగళరావు




నేలకొండపల్లి, జనవరి 5 మన సాక్షి :

టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నేలకొండపల్లి మండలం లోని అమ్మగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. వెంగళరావు ఎన్నికయ్యారు. వెంగళరావు గతంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి గా, జిల్లా కార్యదర్శి గా పని చేశారు. ఆదివారం జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఉపాధ్యాయ సమస్యల పై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. తన పై సంఘం నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందున్న సమర్ధవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. సంఘం బలోపేతం కోసం శక్తి వంచన తేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ను పలువురు ఉపాధ్యాయలు అభినందించి ఘనంగా సన్మానించారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు




నిజామాబాద్ జిల్లా భీంగల్ జనవరి 5: మన సాక్షి

బాల్కొండ మండలం నాగపూర్ గ్రామానికి చెందిన సరికెల సంఘ సభ్యులు,మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామానికి చెందిన మత్స్యకార సంఘం సభ్యులు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు ఆకర్షితులై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజాపాలనకు మద్దతుగా కాంగ్రెస్ పార్టిలో చేరడం జరిగింది. వారికి బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్, పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికారు

# డాబాల వద్ద డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

## రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ ,జనవరి 05, మన సాక్షి:**





రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మొట్ట మొదటిసారిగా నల్గొండ జిల్లాలో జాతీయ రహదారిపై ప్రమాదాలను గురించి నివారించేందుకుగాను డ్రైవర్లకు దాబాల వద్ద ఉచిత కంటి పరీక్షలతో పాటు, కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, వట్టిమర్తి వద్ద ఉన్న డూన్ పంజాబీ ధాబాలో రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా డ్రైవర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోనే భారత దేశంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాగే తెలుగు రాష్ట్రాల్లో సైతం ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రతిరోజు 70 నుండి 80 వేల వాహనాలు తిరుగుతాయని ఈ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు మొట్టమొదటి సారిగా ఎవరు చేపట్టని విధంగా వినూత్నంగా డ్రైవర్లకు దాబాలోనే కంటి పరీక్షలు నిర్వహించి ఎవరికైనా దృష్టిలోపం ఉన్నట్లయితే తక్షణమే అద్దాలు ఇచ్చే విధంగా జిల్లా యంత్రాంగం, పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నదని,ఇందుకు ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పీ శరత్చంద్ర పవార్లను అభినందించారు. రహదారి ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, కుటుంబాలు వీధిన పడతాయని, ప్రాణాలు కాపాడే ఒక మంచి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గంటల తరబడి దూరప్రాంతాల నుండి భారీ వాహనాలను నడిపే డ్రైవర్లు నిర్లక్ష్యం వల్ల, అలాగే సమయా భావం, సరైన డబ్బులు లేకపోవడం వంటి కారణాలవల్ల కంటిచూపును నిర్లక్ష్యం చేస్తారని, ఎవరికైనా దృష్టిలోపం ఉన్నట్లయితే దానివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ,ఈ ప్రమాదాలను తగ్గించాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రహదారులపై ప్రమాదాలు తగ్గించే బాధ్యత డ్రైవర్ల చేతుల్లోనే ఉందని అన్నారు. చిట్యాల, నార్కట్పల్లి పరిధిలో ఎక్కువ ప్రమాదాలు జరిగేందుకు యాక్సిడెంట్ స్పాట్స్ ఉన్నాయని, విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిని ఆరు లైన్ల రహదారిగా మార్చేందుకు మే చివరినాటికి టెండర్లు పూర్తిచేసి పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. రెండు సంవత్సరాలలో ఆరు లైన్ల పనులను పూర్తి చేస్తామని తెలిపారు. వాహనాల డ్రైవర్లతో పాటు, ఆర్టీసీ డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని ,ట్రాఫిక్ భద్రతలను పాటించాలని, సిగ్నల్ వద్ద నియమాలను తూ.చా తప్పకుండా అమలు చేయాలని ఆయన సూచించారు. వట్టిమర్తి దగ్గర ఏర్పాటు చేసినట్లుగానే కోదాడ, మిర్యాలగూడ ల లో సైతం ఇలాంటి ఉచిత కంటి పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.

డ్రైవర్లు, వాహనదారులు, ప్రజలు రహదారి నియమాలను పాటిస్తే 70 శాతం ప్రమాదాలను నివారించవచ్చుని చెప్పారు. ప్రమాదాల నివారణకు ఉద్దేశించి ఏర్పాటు చేస్తున్న ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాలకు ప్రతీక్ ఫౌండేషన్ తరపున అవసరమైన సహకారాన్ని అందిస్తామని ఆయన వెల్లడించారు .ఇలాంటి మంచి కార్యక్రమాలను చేపట్టడం వల్ల ప్రజలను కాపాడిన వారు అవుతారని అన్నారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ లారీ డ్రైవర్లు దూర ప్రాంతాల నుండి ప్రయాణం చేస్తూ గంటల తరబడి వాహనాలు నడుపుతుంటారని, సమయం లేకపోవడం, అలాగే సరైన పరీక్షలు నిర్వహించుకోనేందుకు అవకాశాలు లేకపోవడం ,డబ్బు లేకపోవడం వంటి కారణాలవల్ల డ్రైవర్లు దృష్టిలోపంతో వాహనాలు నడిపినప్పుడు ప్రమాదాలు జరుగుతాయని ,దీనివల్ల డ్రైవర్ల ప్రాణాలతో పాటు, ఇతర ప్రాణాలకు ముప్పు ఉందని అన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రమాదాలను నివారించి వారి ప్రాణాలు కాపాడేందుకు, అలాగే ప్రజల ప్రాణాలను రక్షించేందుకు వట్టిమర్తి వద్ద లారీ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాము చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం తో పాటు, గంటలోపే అద్దాలను సైతం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, దేశంలో ఏ జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ఉండరని, ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహన డ్రైవర్లు, దూర ప్రాంతాల నుండి వచ్చే వారి ఉపయోగార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. డ్రైవర్ల దృష్టిని పెంచడం వలన ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. 2023 లో నల్గొండ జిల్లాలో 58 హాట్స్పాట్ కేంద్రాలు ఉండగా, ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల వాటిలో 17 తగ్గించామని, ఈ సంవత్సరం మరింత పటిష్టంగా కృషిచేసి రోడ్డు ప్రమాదాలను తగ్గిస్తామని అన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, రహదారి భద్రత నిబంధనలను తూ.చా తప్పకుండా పాటించాలని కోరారు.

జిల్లాలో ప్రతి సంవత్సరం 800 వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ దూరం చూపు ,దగ్గర చూపు సమస్యలు ఉండడం , నిరంతరం విధుల్లో ఉంటూ సమయం లేక కళ్లను పరీక్షించుకోలేక, దృష్టిలోపం వల్ల డ్రైవర్లు ప్రమాదాలకు గురవుతున్నారని, ఇలాంటి ఉచిత కంటి వైద్య పరీక్షల వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, ఇది ఒక మంచి అవకాశం అని అన్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగేవని, వీటన్నింటిపై కేంద్రమంత్రి తో చర్చించి బ్లాక్ స్పాట్ ను గుర్తించి ఆ బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్లుగా మార్చడమే కాకుండా, పనులను ప్రత్యేకించి బ్లాక్ స్పాట్లను మూసివేసే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. నల్గొండ జాతీయ రహదారిపై డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాలు నిర్వహించడం రాష్ట్రానికే ఆదర్శమని అన్నారు. డ్రైవర్లు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి మాట్లాడారు .డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి,ఆర్టీవో లావణ్య,ఆర్డిఓ అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి ,చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కేటీఆర్ని కలిసి బిఆర్ఎస్ నాయకులు



**శేరిలింగంపల్లి ( జనవరి 05)మన సాక్షి**

నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జమ్మయ్య, నరసింహ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, స్వామి ముదిరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అయ్యప్పలో హైడ్ర కూల్చివేతలు



**శేరిలింగంపల్లి (జనవరి 05)మన సాక్షి**

హైడ్రా అధికారుల దూకుడు మళ్ళీ మొదలయ్యింది ..హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాల కూల్చివేతల పరంపరా కొనసాగుతోంది. ఆదివారం శేరిలింగంపల్లి మాదాపూర్ లో హైడ్రా అధికారులు ఓ అక్రమ నిర్మాణం పై చర్యలు చేపట్టారు. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మిస్తున్న ఐదంస్తుల బిల్డింగ్ నీ కూల్చేశారు అయ్యప్ప సొసైటీ వద్దకు హైడ్రా అధికారులు భారీగా పోలీసులతో మోహరింఛీ పోలీసుల భద్రత మధ్య హైడ్రా సిబ్బంది అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసింది, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా హైడ్రా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. కూల్చివేస్తున్న భవనం రోడ్డు పక్కనే ఉండటంతో పవర్ సప్లై ఆపేశారు. భవనాన్ని కూలుస్తున్న సమయంలో ట్రాఫిక్ ను పూర్తిగా నిలిపి వేశారు. దీంతో వాహనదారులు చాలా ఇబ్బంది పడ్డారు. నిబంధనలను పట్టించుకోకుండా అక్రమంగా నిర్మిస్తున్న ఏ నిర్మాణాన్నైనా కూల్చేస్తామని హైడ్రా అధికారులు ముందు నుంచీ చెబుతూనే ఉన్నారు. అయినా కూడా కొంతమంది వాటిని పెడ చెవిన పెడుతున్నారు. ఇప్పుడు అయ్యప్ప సొసైటీలో నిర్మించిన భవనం కూడా నిబంధనాలకి విరుద్ధంగా అతిక్రమించి కట్టినదే. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్, గ్రౌండ్ తో పాటూ 5 అంతస్తు భవనాన్ని నిర్మిస్తున్నారని అక్కడ స్థానికులు హైడ్రాకు పిర్యాదు చేయ్యాడం తో ఫిర్యాదుల మేరకు భవనాన్ని పరిశీలించిన అధికారులుఆదివారం అయ్యప్ప సొసైటీలో కూల్చివేతలకు శ్రీకారం చుట్టింది.అయితే బిల్డర్ల ఒత్తిడికి హైడ్రా వెనకడుగు వేస్తుందా లేక హైడ్రా ఇదే దుకుడుని ప్రదర్శిస్తుందా..లేక తూ.తూ.మంత్రంగా వ్యవహరిస్తుంద అన్న అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. అంతే కాకుండా వందలాది ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చల విడిగా పదులకు మించిన అంతస్తుల భవనాలు నిర్మాణంలో ఉన్నాయి మరి వాటి సంగతి ఏంటి అని స్థానికంగా హైడ్రా ను ప్రశ్నిస్తున్నారు.

## చెట్లు పెరిగి మూసుకుపోయిన శ్రీరాంసాగర్ కాల్వ



**పెన్ పహాడ్,జనవరి 05,మన సాక్షి:**

చెట్లు పెరిగి శ్రీరాంసాగర్ కాలువలు మూసుకుపోయిన కాలువలు రూపం లేకుండా పోయిన పట్టించుకునే నాధుడు లేడు పాలకులు మారిన శ్రీరామ్ సాగర్ కాల్వల చివర ఆయకట్టు రైతుల ఇబ్బందులు మారడం లేదు ఎస్సారెస్పీ రెండో దశ కింద జిల్లాలో ఆయకట్టేతర ప్రాంతాలకు సాగునీటిని పారించేందుకు కాలువలు తవ్వి సుమారు రెండున్నర దశాబ్దాలు అవుతున్న చివరనున్న మండల పరిధిలోని భూములకు ఎద్దడి లేకుండా ఏనాడు నీరు వచ్చింది లేదు కాలువల్లో సామర్థ్యం మేర నీటి విడుదల ఎప్పుడు జరిగింది లేదని జరిగిన పంపిణీ విధానం లేక నీళ్లు కాలువల్లో పారింది లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు మారుమూల వ్యవసాయ భూములకు సాగునీటిని తీసుకెళ్లే మైనర్ కాలువలు పిల్ల కాలువలు ఏళ్ల తరబడి మరమతులకు నోచుకోక రూపం కోల్పోయాయి. పెన్ పహాడ్ మండలంలోని వివిధ గ్రామాల పరిధిలో ఎక్కువ శాతం కొన్ని వందల ఎకరాలకు పైగా సాగునీరు అందించేందుకు నిర్మించిన కాలువలు నిర్వహణ లేక నీళ్లు పారే పరిస్థితి లేదు. యాసంగి సీజన్ కు శ్రీరామ్ సాగర్ కాల్వల ద్వారా వారబంది పద్ధతిలో నీటిని విడుదల చేసిన మైనర్ కాలువల నిండా చెట్లు పెరిగి నీళ్లు ముందుకు కదిలే పరిస్థితి కనిపించడం లేదు తూములకు ఎక్కడ షటర్లు లేవు అక్కడక్కడ రైతులు హిస్టారీతిన కాలువలకు గండ్లు షట్టర్లకు గుండ్లు అడ్డంగా ఉన్నాయి ఇన్ని కష్టాల మధ్య ఈ యాసంగి కి చివరిదాకా సాగునీరు అందించడం అధికారులకు కత్తి మీద సామే అధికారులు యుద్ధపరాధపదికన కాలువల లో చెట్లు తొలగించి షట్టర్లు ఏర్పాటు చేసి పకడ్బందీ ప్రణాళికతో దిగితేనే చివరిదాకా గోదావరి జలాలు అందుతాయని రైతులు కోరుతున్నారు.నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి శ్రీరాంసాగర్ కాలువలు తోవ్వుతున్న సమయంలో నష్టపోయిన రైతులకు నాటి ధర ప్రకారము డబ్బులు ఇవ్వడం జరిగిందని కొంతమంది రైతులు శ్రీరాంసాగర్ కాల్వ కట్టలను చెడిపి పొలాలుగా మారుస్తున్నారని అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు...

## 38 వ ఆలిండియా కుంగ్ ఫు- కరాటే ఛాంపియన్ షిప్ గోల్డ్ మెడల్



**నారాయణపేట టౌన్, జనవరి 05 మనసాక్షి :-**

షాద్ నగర్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఆల్ ఇండియా 38వ కుంగ్ ఫు- కరాటే చాంపియన్ పోటీల్లో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ జిల్లా కేంద్రానికి చెందిన బాలికల విభాగంలో మహేశ్వరి ఆల్ ఇండియా కుంగ్ ఫు - కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించినట్టు, బాలుర విభాగంలో దామర్ గిద్దకు చెందిన విద్యార్థి శివశంకర్ గోల్డ్ మెడల్ సాధించారని కోచ్ కరాటే మాస్టర్ అశోక్ తెలిపారు. వారికి నిర్వాహకులు గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసా పత్రాన్ని అందించారని ఆయన తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా : భీంగల్ జనవరి 5: మన సాక్షి**



మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామంలో పలు బాధిత కుటుంబాలను వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. అడ్డబోర్ తండా కు చెందిన ఆత్మీయులు లావుడియా నారాయణ భార్య లావుడియా గెనిబాయ్ కాలం చేయడంతో వారిని,బడితండా కు చెందిన గుగులోత్ రవి వాళ్ళ తండ్రి గుగులోత్ గోవింద్ కాలం చేయడంతో వారిని, సర్పంచ్ తండా కు చెందిన ఆత్మీయులు చిన్న గారి తండ్రి గుగులోత్ రామ్ సింగ్ కాలం చేయడంతో వారిని పరామర్శించారు..

## ఎస్ఐ బాబును సన్మానించిన లిఫ్ట్ చైర్మన్



**మఠంపల్లి,జనవరి 05,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి.బాబు ను ఆదివారం నూతనంగా ఎన్నికైన గుర్రబోడు లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ రామావత్ హనుమ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్సై బాబు మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూడవత్ రామారావు, మాజీ లిఫ్ట్ చైర్మన్ మూడవత్ మట్టపల్లి నాయక్, రమావత్ బన్యా నాయక్, కేతావత్ హోతిరాం నాయక్, మూడవత్ బాల నాయక్, ఎం. మోతిలాల్ నాయక్, రామావత్ నరసింహ నాయక్, ఆర్. మన్యా నాయక్, పార్వతీ రాము మాజీ వార్డ్ మెంబర్, ఎం. చందు నాయక్, రామ్ చందర్ నాయక్, ఎం రమేష్ ఎం శంకర్ నాగు నాయక్ ఆర్ నాగు నాయక్, మగ్యా నాయక్, ఆర్. శివ ,ఆర్.నాగు, ఎం మత్రు, ఎం మురారి, ఆర్. రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం స్వామి భక్తులు పాదయాత్ర



**రామసముద్రం,జనవరి 05,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో ఏడుకొండలు వెంకటరమణ స్వామి దర్శనం కోసం స్వామి మాల ధరించి ఇరుముడి కట్టుకుని గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో స్మరించు కుంటూ రామసముద్రం, తిరుమల రెడ్డి పల్లె, గుంతలపేట, నరసాపురం, శ్రీరాములుపల్లె, జంగాలపల్లె, కమతంపల్లె గ్రామాల నుండి వెంకన్న భక్తులు వందలమంది పాదయాత్రకు బయలుదేరారు. ఆదివారం సూర్యోదయం పుట్టక మునుపే స్వామికి నియమ నిష్టాలతో ఇరుముడిని శ్రీ లక్ష్మి జనార్థన స్వామి ఆలయం లో పూజలు చేసి గందోడి ఆంజప్ప ఆధ్వర్యంలో భక్తులు బయలుదేరారు. ఈ సందర్భంగా గందోడి ఆంజప్ప, పూజారి గంగప్ప, నాగార్జున,సాఫ్ట్ వేర్ ఇంజనీర్ రాంచంద్రఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి నెలలో బయలుదేరి వైకుంఠ ఏకాదశి రోజున స్వామి దర్శనం చేసుకుంటామన్నారు. గత 10సంవత్సరాలుగా వైకుంఠ ఏకాదశి రోజున స్వామిని దర్శనం చేసుకోవడం జరుగుతుందన్నారు. వైకుంఠ పర్వదినం రోజున స్వామి దర్శనం చేసుకుంటే ఎంతో పుణ్యం కలుగుతుందన్నారు. పాదయాత్ర చేసే వెంకన్న భక్తులకు గందోడి ఆంజప్ప, పూజారి గంగప్ప,సాఫ్ట్ వేర్ రామచంద్ర, నరసాపురం గ్రామస్థులు భోజనాలు సదుపాయం కల్పించారు.ఈ పాదయాత్రకు బయలుదేరిన భక్తులు గందోడి ఆంజప్ప, పూజారి గంగప్ప, నాగార్జున, సాఫ్ట్ వేర్ రామచంద్ర, బద్రినారాయణ, నరసాపురం గ్రామపెద్దలు గ్రామస్థులు ,వెంకటేష్, బాలాజీ,సుబ్రహ్మణ్యం, నాగరాజ, మునిబోయిన రెడ్డెప్ప, మోడల్ సుబ్బు ఈశ్వరమ్మ,అమర, కిరణ్ గోవిందప్ప, బాషా, నారాయణ, నారాయణ స్వామి,ఆంజి , శీనప్ప, తదితరులు పుంగనూరు, చౌడేపల్లె, సదుం మీదుగా తిరుమలకు పాదయాత్ర గాస్వామి దర్శనం కోసం వెల్లారు.

# ఏ.ఎన్.సి భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్లగొండ, జనవరి 05, మన సాక్షి:**

గర్భిని స్త్రీల గర్భస్థ శిశు పరీక్షలకు సంబంధించి నూతనంగా నిర్మిస్తున్న ఏ ఎన్ సి భవనాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.ఆదివారం అయన నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆంటినేటల్ పరీక్షల భవన పనుల నిర్మాణానికి పూజ చేశారు.గర్భస్థ పరీక్షల నిమిత్తం ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు , అంతేకాక ప్రసవానికి ముందు ఆసుపత్రిలో చేరే వారు, వారి సహాయకులకు అనువుగా ఉండేందుకుగాను ఈ కేంద్రం నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టాలని ,అంతేకాక సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు.అనంతరం మంత్రి ఆసుపత్రిలోని పలు వార్డులను,విభాగాలను పరిశీలించారు. పోస్ట్ నేటల్ వార్డు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు .అలాగే పోస్ట్ నేటల్ వార్డులో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏ సి లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసవం తర్వాత తల్లి ,బిడ్డల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు ,ఇతర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఈ వార్డు ఉపయోగపడుతుందని చెప్పారు. ఇందులో భాగంగా అవసరమైన సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేసే పలువురు డాక్టర్లు,స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఇతర ప్రాంతాలలో డిప్రెషన్ పై పని చేస్తున్నారని తెలుసుకున్న మంత్రి ఆస్పత్రి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిలోనే పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గైనిక్, జనరల్ సర్జన్, స్టాఫ్ నర్సుల కొరతను తీరుస్తామని ఆయన ఆసుపత్రి యాజమాన్యానికి తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మంచి సేవలను అందించిన బెస్ట్ డాక్టర్ కు ప్రతినెల 15000 రూపాయల పారితోషకం ఇచ్చే విధంగా ఇది వరకే ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ డాక్టర్ పొట్ల శ్రీనివాస్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిజిహెచ్ ఇన్చార్జి సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్, డాక్టర్ వందన,డాక్టర్ స్వరూపా రాణి, తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి స్థానిక ఐటిఐలో నిర్మాణంలో ఉన్న ఏటీసీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

## ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి



**సూర్యాపేట జనవరి 05,మన సాక్షి:**

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలుగురి గోవింద్ డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని సీతారాంపురంలో జరిగిన సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం వెంటనే వేగవంతం చేసి ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా చేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేసే విధానాన్ని రద్దు చేయాలన్నారు. నియోజకవర్గానికి 3500 ఇస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారని అవి ఏ మూలకు సరిపోవు అన్నారు. నియోజకవర్గానికి పదివేల ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల కు నేటికీ బిల్లులు రాలేదని ప్రభుత్వం వెంటనే వాటికి కూడా బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని ప్రజలు ఎక్కువగా ఉన్నారని ప్రభుత్వం తక్షణమే భూమి కొనుగోలు చేసి ఇంటి స్థలం లేని పేదలకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని కోరారు. రేషన్ కార్డులు లేక గత పది సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ప్రకటనకు మాత్రమే పరిమితమైంది తప్ప సంవత్సర కాలంగా ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదు అన్నారు. తక్షణమే అర్హులందరికీ రేషన్ కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో సిపిఎం పార్టీ వన్ టౌన్ పట్టణ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ మామిడి పుల్లయ్య పిట్టల రాణి ఒట్టే ఎర్రయ్య కప్పల సత్యం మాధగోని మల్లేష్ టేకుల సుధాకర్ రాచూరి జానకిరాముల పోతురాజు లక్ష్మి మారయ్య గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మేషన్ రోడ్డుకు ప్రజలు సహకరించాలి



**కంగ్టి ,జనవరి 05, మన సాక్షి:**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం సుక్కలతీర్థ్ గ్రామ శివారులో కొత్త ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూమి కోసం స్థానిక యాజమాన్యంతో డీసీసీ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ సమావేశమై చర్చించారు. ఫార్మేషన్ రోడ్డుకు ప్రజల సౌకర్యానికి సహకరించాలని చంద్రశేఖర్ కోరారు. రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దామ నాగన్న, వైద్యనాథ్ పాటిల్, శివాజి పటేల్, కీరు నాయక్, రాంకిషన్, లక్ష్మణ్ ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట,జనవరి 05,మన సాక్షి:**

నిరుపేదలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సువెన్ ఫార్మ హెడ్ ఎం.రమేష్ బాబు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్లో సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందంచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సువెన్ పరిసర ప్రాంతాల ప్రజలు దూర ప్రాంతాల్లో ఉండే పెద్దసుపత్రులకు వెళ్ళే అవసరం లేకుండా అక్కడి ఆసుపత్రి వైద్యబృందంచే ఈ ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో ప్రతి నెల ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ శిభిరంలో గైనకాలజీ, ఆర్థోపెడిక్, కార్డియాలజీతో పాటు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నీలాబాయి లింగానాయక్, సీఎస్ఆర్ ఇంచార్జి పి.ఎస్.ఎన్. మూర్తి, హెచ్ఆర్ హెడ్ వెంకట రమణ, మెయింటెనెన్స్ పి.జె.రైడ్, ఇహెచ్ఎస్ పి.వి.రమణ, ప్రొడక్షన్ ఎం.వి.రమణ, డీవీఎస్, అడ్మినిస్ట్రేషన్ సైదులు, విజయ చక్రునాయక్, జీవన్, శంకర్ నాయక్, శివరాంనాయక్, లింగానాయక్ తో పాటు సువెన్ హెచ్ఎడిలు,ఉద్యోగులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు ఘన స్వాగతం



**కొండమల్లేపల్లి,జనవరి 05,మన సాక్షి:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపదాస్ మునీషీ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాల నాయక్ ఘన స్వాగతం పలికారు. ఆదివారం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లో జరిగే జాతీయ ఆదివాసి శిక్షణ తరగతులకు హాజరయ్యేందుకు వెళుతూ ఉండగా మార్గ మధ్యలో కొండమల్లేపల్లి పాల పాలకేంద్రం వద్ద వారికి స్వాగతం పలుకుతూ వారితో సేపు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతం గురించి అడిగి తెలుసుకున్నారని,రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీని మరింత ప్రతిష్టంగా చేసి పార్టీ గెలుపు దిశగా వెళ్లాలని, ప్రభుత్వ అమలు చేసే సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు తీసుకెళ్లాలని, అదేవిధంగా పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకుని గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలని, కార్యకర్తకు ఆపద వస్తే ఎమ్మెల్యే చూసుకోవాలని సూచించారు.అనంతరం బీఎస్సీ రాష్ట్ర నాయకులు ఏ కుల రాజు రావు కి కాంగ్రెస్ పార్టీలోకి కదువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిరాజ్ ఖాన్ ,వేణుధ రెడ్డి, హరికృష్ణ, వెంకటయ్య, సురేష్, బిక్కు వేమన్ రెడ్డి, తదితరులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో సీట్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**పెన్ పహాడ్,జనవరి 05,మన సాక్షి:**

తెలంగాణ ఆదర్శ పాఠశాల అనాజిపురంలో 6,7 తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలిపోయిన సీట్లకు జనవరి 6 నుండి 28 వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోడి లింగయ్య తెలిపారు. ఆన్లైన్లో అప్లై చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 3 నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని,ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఏప్రిల్ 13న నిర్వహించబడును అని తెలియజేశారు. అడ్మిషన్ కొరకు ఆన్లైన్లో అప్లై చేయుటకు ఓసి విద్యార్థులు 200 రూపాయలు మరియు బిసి ఎస్సి ఎస్టి పిహెచ్సి ఈడబ్ల్యూసి విద్యార్థులు 125 చెల్లించి %ష్త్రజూ౯/వశ్రీఖఅస్త్రుఖఅఖుఎం.స్త్రశీజ.ఱఅ% అప్లై చేసుకోవలెను. అనాజిపురం ఆదర్శ పాఠశాల పక్కా భవనం మరియు సువిశాల ప్రాంగణము, ఆహ్లాదకరమైన ఆట స్థలము , మధ్యాహ్న భోజనము, ఉచిత స్కూల్ యూనిఫార్మ్, ఉచిత పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, మినరల్ వాటర్ సౌకర్యం, ప్రయోగశాలలు కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, డిజిటల్ క్లాసుల తో బోధనా.సూర్యాపేట నుండి, చెట్ల ముకుందాపురం వయా పెన్ పహాడ్ నుండి దోస పహాడ్ నుండి అనాజిపురం ఆదర్శ పాఠశాల వరకు ఉచిత బస్సు సౌకర్యం కలదు. క్రమశిక్షణను దేశభక్తిని పెంపొందించే ఎన్సిసి , సౌకర్యాలతో పాటు, అంకితభావం, అనుభవంతో కూడిన అధ్యాపక బృందం కలరు. ఇంగ్లీష్ మీడియంలో బోధనా అనుభవం కలిగిన ఉత్తమ ఉపాధ్యాయ బృందం చే నిత్యం ఆంగ్ల భాష నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ మరియు భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను మెరుగుపరచుటకై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. 9989636205 మిగిలిన వివరాలకు పాఠశాలలో ఈ నెంబర్లో సంప్రదించగలరు.

# దేవరకొండలో ఎంఎఫ్ ఫన్ పేర్ ఎక్సిబిషన్ ప్రారంభం

## సందర్శకులను ఆనందడోలికల్లో తేలియాడేలా చేసే రోబోటిక్ ఏనిమల్స్

**దేవరకొండ, జనవరి 05,మన సాక్షి :**



దేవరకొండ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని, ఆనందాన్ని కలిగించేందుకు శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వాహకులు ఎంఎస్ ఫన్ పేర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఎగ్జిబిషన్లు చూడటం వల్ల చిన్న పిల్లల్లో మానసిక వికాసం జరిగి పరిపక్వం పొందుతారని పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ నిత్యం బిజీబిజీగా గడిపే దేవరకొండ పట్టణ, పరిసర ప్రాంత వాసుల కోసం, చిన్నారులకు పెద్దలకు కుటుంబ సమేతంగా ఈ ఎగ్జిబిషన్ ఆనందాన్ని, ఆహ్లాదాన్ని ఇస్తుందని అన్నారు. సినిమాలలో సెట్టింగ్ల మాదిరిగా స్వాగతం పలికే విధంగా రోబోటిక్ ఏనిమల్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ఎగ్జిబిషన్లో అడుగుపెట్టిన వారి కోసం నిర్వహించిన స్వాగత వేడుక సందర్శకులు మంత్రముగ్ధుల్ని చేస్తుందని తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా ఎగ్జిబిషన్ మొక్క ద్వారాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ తరచి ఉంటుందని తెలిపారు. ఎగ్జిబిషన్లో వివిధ రాష్ట్రాలకు చెందిన అనేక వస్తువులు అమ్మకానికి ఉంచామని పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా ఆనందాన్ని కలిగించే వీల్, బ్రేక్ జంబో జెట్, ట్రైన్, బోర్డ్, రేసింగ్ జాయింట్ డాన్స్, డ్రాగన్ వాటర్ కార్, ధూమ్ బైక్, చిన్నపిల్లల కొరకు అనేక ఆట వస్తువులతో ఏర్పాటు చేశారని అన్నారు. చాట్ బండార్, ఐస్ క్రీమ్, పలు రకాల స్నాక్స్ సరాసమైనా ధరలకు లభిస్తాయని పేర్కొన్నారు. ఎగ్జిబిషన్లో పిల్లల ప్రత్యేకంగా చేసిన గేమ్ చిన్నారులు కోసం ఏర్పాటు జోన్లో ఆటలాడుతూ సందడి చేయవచ్చు అని అన్నారు. మ్యాజికల్ గార్డెన్లో బ్రేక్ డ్యాన్స్లో పాల్గొని సందర్శకులు ఆనందం కలిగిస్తుందని అన్నారు. సందర్శకుల కోసం కట్టుదిట్టమైన చర్యలు భద్రత ఏర్పాటు చేశామని అన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గంటలు తరబడి కరెంటు కోతలు..!

**కొండమల్లేపల్లి,జనవరి 5 మన సాక్షి:**



కొండమల్లేపల్లి పట్టణ ప్రజలకు కరెంటు తిప్పలు రోజు రోజుకి ఎక్కువ అయితున్నాయి. రోజుకి ఎన్నిసార్లు కరెంటు పోతుందో, ఎన్నిసార్లు వస్తుందో తెలియని పరిస్థితి.పట్టణ పరిధిలో వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులకి చీటికిమాటికి కరెంటు పోవడం వల్ల వ్యాపారస్తులకు తీరని నష్టం జరుగుతుంది. ప్రజలు విలవిలాడుతున్నారు. గత ప్రభుత్వం కాలంలో కరెంటు కష్టాలు లేవని ఈ ఏడాది కాలంలో కరెంటు వల్ల కష్టాలు వస్తున్నాయని ప్రజలు అంటున్నారు రాత్రి టైం లో వాహనదారులకు చీకటిగా ఉండటం వలన రోడ్డు దాటుతున్న పాదరక్షకులకు కనిపించకపోవడంతో యాక్సిడెంట్ జరుగుతున్నాయి రోడ్డుమీద అనుకోకుండా కుక్కలు రావడం వల్ల ఇబ్బంది జరుగుతుంది. డివైడర్ మీద ఉన్న ఒక్కటి స్టీల్ లైట్స్ వెలగడం లేదు అక్కడక్కడ పూర్తిగా వెలగడం లేదు పట్టించుకోని అధికారులు కరెంటు ఏఈ నీ సంప్రదించగా బ్రేక్ డౌన్స్ అనే రిపేర్లను మెయిన్ లైన్ రిపేర్ అని రాత్రి వేళలో కూడా రిపేర్ చేయడం జరుగుతుందని చెప్తున్నారు.

# కార్పొరేషన్.. కల సాకారమయ్యే వేళ

**కొత్తగూడెం:** మణుగూరు పట్టణం: పారిశ్రామికంగా జాతీయ స్థాయిలో గుర్తింపు గల కొత్తగూడెం–పాల్వంచ జంట పురపాలికలకు మహర్దశ పట్టనుంది. వీటిని కార్పొరేషన్గా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం తాజాగా ఆమోదించింది. కొత్తగూడెం పట్టణంలో 36, పాల్వంచలోని 24 వార్డులతో పాటు సుజాతనగర్ మండలంలోని పంచాయతీలను కలుపుతూ ‘కొత్తగూడెం కార్పొరేషన్’ను ఏర్పాటు చేయనున్నారు. కొత్తగూడెం కేంద్రంగా నూతన జిల్లా ఆవిర్భవించాక నూతన కలెక్టరేట్ సముదాయం, ప్రభుత్వ మెడికల్ కళాశాల అందుబాటులోకి వచ్చాయి. వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకోవడంతో పాటు జంట పట్టణాల్లో కొత్త కాలనీలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కార్పొరేషన్ను ఏర్పాటు చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూరై సమగ్రాభివృద్ధి చెందుతాయి. విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడులు పెరుగుతాయి. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ప్రత్యక్ష ఎన్నికల్లో పాలకవర్గాన్ని, మేయర్ను ఎన్నుకునే అవకాశం కలుగుతుంది. ఎస్సీ, ఎస్టీ సామాజిక, మైనార్టీ వర్గాల వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తారు. ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ వివాదంతో పాతికేళ్లుగా ఎన్నికలకు నోచని పాల్వంచ మున్సిపాలిటీకి కొత్త పాలకవర్గం ఏర్పడేందుకు మార్గం సుగమమైంది.

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వినయ్ గౌడ్ ఎన్నిక

**నడిగూడెం,జనవరి 05,మన సాక్షి :**

సూర్యాపేట పట్టణం సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశరాములు గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపూర్ణ మల్లేష్ గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర చైర్మన్ గిలకత్తుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నియామక పత్రం అందచేయడం జరిగింది వినయ్ గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పరుశరాములు గౌడ్ కి వర్కింగ్ ప్రెసిడెంట్ సంపూర్ణ మల్లేష్ గౌడ్ కి,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ రాష్ట్ర సాంస్కృతిక విభాగం గిలకత్తుల రమేష్ గౌడ్ లకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు కనగాని సత్య నారాయణ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కజ్జురి తిరుపతి గౌడ్. నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు నారగోని అంజయ్య గౌడ్. నల్లగొండ జిల్లా అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్. సూర్యాపేట జిల్లా యూత్ అధ్యక్షులు పులుసు నరహరి గౌడ్. జిల్లా మహిళా అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి. ప్రధాన కార్యదర్శి. గూడ నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.




# ఆంధ్రా అబ్బాయి.. జపాన్ అమ్మాయి..

ప్రేమకు ప్రాంతాలు, కులాలు, మతాలతో సంబంధం ఉండదు. ప్రేమకు ఎల్లలు లేవని అంటారు. ఇది అక్షరాలా నిజమే.. రాష్ట్రాలు, దేశాలు, ఖండాలు వేరైనా ప్రేమలో పడితే వివాహ బంధంతో ఒక్కటవుతారు. తాజాగా ఏపీ చెందిన యువకుడు, జపాన్? యువతి మధ్య మొదలైన పరిచయం.. స్నేహంగా.. తర్వాత ప్రేమగా మారి.. ఇప్పుడు పెళ్లి పీటలు ఎక్కింది. దేశాలు వేరైనా తమ కుటుంబాలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. కర్నూలుకు చెందిన యువకుడు, జపాన్?కు చెందిన యువతి ఉన్నారు. కర్నూలుకు చెందిన కీర్తి కుమార్ జపాన్‌లో సాఫ్ట్?వేర్ ఉద్యోగం చేస్తున్నారు. తాను పనిచేస్తున్న కంపెనీలో ఉద్యోగం చేసే జపాన్ యువతి? రింకాతో స్నేహం ఏర్పడింది. అది ప్రేమగా మారింది. దీంతో వారిద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. పెద్దలందరినీ ఒప్పించి ఆమెను పెళ్లి చేసుకున్నట్లు వరుడు కీర్తి కుమార్ తెలిపారు.

# తగ్గిన జేసీ.. క్షమించమ్మా..

తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి వెనక్కి తగ్గారు. బీజేపీ నేత, నటి మాధవీలతకు సారీ చెప్పారు. మాధవీలతను గురించి ఆవేశంలో అలా అనేశానని.. అలా మాట్లాడటం తప్పేనంటూ క్షమాపణలు చెప్పారు. ఆమెకు మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నట్లు జేసీ తెలిపారు. డిసెంబరు 31న తాడిపత్రి జేసీ పార్కులో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలపై బీజేపీ నేతలు మాధవీలత, సాదినేని యామిని విమర్శలు, ఆరోపణలు చేయడం.. వీటిని తిప్పికొట్టే క్రమంలో జేసీ ప్రభాకర్ రెడ్డి మాధవీలతపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారు. జేసీ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని.. మాధవీలతకు జేసీ ప్రభాకర్ రెడ్డి సారీ చెప్పారు. అయితే తన గురించి మాట్లాడిన రాజకీయ నాయకులంతా ఫ్లెక్సీ గాళ్లేనంటూ జేసీ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మాధవీలత గురించి జేసీ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు రియాక్టయ్యారు. జేసీ ప్రభాకర్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే వారంతా ఫ్లెక్సీ గాళ్లంటూ జేసీ కీలక వ్యాఖ్యలు చేశారు.

# విద్యార్థులకు శుభవార్త..



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల ఇబ్బందులు తొలగించేలా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. మంత్రి నారా లోకేష్ చేసిన విజ్ఞప్తి మేరకు ముందస్తుగా కొన్ని నిధులు విడుదల చేయాలని ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ముందస్తుగా కొన్ని నిధులు విడుదల చేసి కాలేజీ యాజమాన్యాలకు భరోసా కల్పించాలని ప్రభుత్వం, సీఎం నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. అందులో భాగంగానే త్వరలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయనున్నారు.

రాష్ట్రంలోని విద్యార్థులకు ఇబ్బందులు తొలగించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని కాలేజీ యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయనుంది. ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేసిన విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులలో కొంత మొత్తం ముందస్తుగా విడుదల చేసి కాలేజీ యాజమాన్యాలకు భరోసా కల్పించాలని ఇటీవల జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల్ని ఇబ్బంది పెట్టకుండా చూడాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లను ఆదేశించారు.

గత టీడీపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విద్యార్థులు చదువుతున్న కళాశాలల యాజమాన్యాల ఖాతాల్లోనే జమచేసేది. అయితే 2019 ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చిన వైసీపీ.. ఈ విధానాన్ని మార్చింది. కాలేజీలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేసే విధానం తెచ్చారు. ఆ తర్వాత విద్యార్థులు, తల్లుల పేరిట జాయింట్ బ్యాంక్ ఖాతాలు తెరిపించి అందులో జమ చేయడం మొదలెట్టారు. విద్యార్థుల తల్లులు ఆ తర్వాత ఈ మొత్తాన్ని కాలేజీ యాజమాన్యాలకు చెల్లించాల్సి ఉండేది. అయితే వైసీపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు బకాయిలు పెట్టడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. చదువు పూర్తి చేసుకున్న విద్యార్తులకు కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికేట్లు అందించని పరిస్థితి నెలకొంది.

ఈ నేపథ్యంలోనే ఎన్నికల ప్రచారం సమయంలో తాము అధికారంలోకి వస్తే ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. నారా లోకేష్ సైతం యువగళం పాదయాత్రలో ఇదే విషయంపై విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ కూటమి సర్కారు దీనిపై ప్రకటన చేసింది. మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి శాసనమండలి వేదికగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కొనసాగిస్తామని ప్రకటించారు, అయితే వైసీపీ సర్కారు అనుసరించిన విధానం తరహాలో కాకుండా నేరుగా కాలేజీ యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు చెల్లిస్తామని తెలిపారు,

ఈ క్రమంలోనే ఇటీవల జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో మంత్రి నారా లోకేష్ ఈ విషయాన్ని ప్రస్తావించారు. కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు, కాలేజీలకు భరోసా కల్పించేలా ప్రాధాన్య క్రమంలో ముందస్తుగా కొంచెం మొత్తం విడుదల చేయాలని కోరారు. దీనికి మంత్రిమండలి, సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. ఈ క్రమంలోనే విడతల వారీగా నిధులు చెల్లింపులో భాగంగా ముందుగా కొన్ని నిధులు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# ఏపీ ప్రజారోగ్యశాఖ కీలక సూచనలు..

కొత్త వైరస్ వ్యాప్తిపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. చైనా, జపాన్ దేశాలలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు భారీగా నమోదవుతున్న తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అప్రమత్తమయ్యాయి. ప్రస్తుతానికి మన దేశంలో కొత్త వైరస్ కేసులు నమోదు కాలేదని.. ఆందోళన అవసరం లేదని అధికారులు చెప్తున్నారు. అయితే కొవిడ్ తరహాలోనే కొత్త వైరస్ లక్షణాలు ఉంటాయని ఏపీ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి తెలిపారు. ప్రస్తుతానికి ఎలాంటి కేసులు నమోదు కాలేదని.. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవాళ్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

హెచ్ఎంపీవీ వైరస్.. పూర్తిగా చెప్పాలంటే హ్యూమన్ మెటా న్యూమో వైరస్.. గత కొన్ని రోజులుగా దేశ ప్రజలను ఆందోళన పరుస్తున్న అంశమిది. చైనాలో ఈ వైరస్ కేసులు భారీగా నమోదవుతున్న నేపథ్యంలో.. కరోనా తరహాలో మరో మహమ్మారి తప్పదా అనే ఆందోళన వ్యక్తమవుతోంది. చైనాతో పాటుగా జపాన్‌లోనూ భారీగా కేసులు నమోదవుతున్న వేళ.. ఈ భయం మరింత ఎక్కువైంది. ఇక ఇప్పటికే కొవిడ్ మహమ్మారి విలయ తాండవాన్ని చూసిన దేశం, కేంద్ర ప్రభుత్వం.. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ కొత్త వైరస్ గురించి ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతోంది. ప్రస్తుతానికి మన దేశంలో ఈ కొత్త వైరస్ కేసులేవీ నమోదు కాలేదని.. ఆందోళన అక్కర్లేదని అధికారులు చెప్తున్నారు.



హెచ్ఎంపీవీ వైరస్ గురించి ఏపీ ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ పద్మావతి కీలక వ్యాఖ్యలు చేశారు. హెచ్ఎంపీవీ వైరస్ సోకిన తర్వాత మూడు నుంచి 10 రోజుల్లోగా వ్యాధి లక్షణాలు బయటపడుతాయని చెప్పారు. సాధారణ జలుబు లక్షణాలే ఈ వైరస్ సోకిన వారికి కూడా ఉంటాయన్న ఏపీ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్.. దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం, ముక్కు దిబ్బెడ వంటి సమస్యలు కన్పిస్తాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో హెచ్ఎంపీవీ కేసులు లేవని పద్మావతి తెలిపారు. దేశంలోనూ ఎలాంటి కేసులు నమోదు కాలేదని వివరించారు. కొత్త వైరస్ గురించి ప్రజలు ఎవరూ భయపడాల్సిన పనిలేదన్నారు. కొత్త వైరస్ న్యూమో విరిలే కుటుంబానికి చెందినదని.. కొవిడ్ తరహాలోనే ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఏపీ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి వెల్లడించారు. వైరస్ సోకిన వ్యక్తులు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వారి నోటి నుంచి వెలువడే తుంపర్లు ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందన్నారు. వ్యాధి సోకిన వారితో షేక్ హ్యాండ్స్, సన్నిహితంగా మెలగడం ద్వారా వైరస్ విస్తరించే అవకాశం ఉందన్నారు. వైరస్ సోకిన వారిలో సాధారణ ఫ్లూ లక్షణాలే ఉంటాయని.. కొన్నిసార్లు న్యూమోనియా, బ్రాంకైటిస్ (ఆస్తమా) వంటి శ్వాసకోశ సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. హెచ్ఎంపీవీ వైరస్ నియంత్రణ కొవిడ్ సమయంలో పాటించిన జాగ్రత్తలనే పాటించాలని డాక్టర్ పద్మావతి సూచించారు. సబ్బు నీటితో చేతులు శుభ్రపరుచు కోవడం, కర్చీఫ్ వాడటం, రద్దీగా ఉండే ప్రదేశాల కు దూరంగా ఉండటం, ఒకరి వస్తువులను మరొకరు వాడకుండా ఉండటం వంటి చర్యల ద్వారా వైరస్ వ్యాప్తిని నిరోధించవచ్చని సూచిం చారు. అలాగే వైరస్ లక్షణాలు కనిపిస్తే క్వారంటైన్‌లో ఉండడం మంచిదని సూచించారు. వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని పద్మావతి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని వివరించారు.

# ఆసియాలోనే పొడవైన మెట్రో డెబుల్ డెక్కర్.. ఏపీలోనే!



ఏపీలో మెట్రో ప్రాజెక్టుల నిర్మాణాలపై కసరత్తు జరుగుతోంది. విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో రైల్ ప్రాజెక్టులు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. మెట్రో ప్రాజెక్టుల నిర్మాణంపై రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు వెళ్లాయి. ఇందులోభాగంగా విశాఖ మెట్రోను డబుల్ డెక్కర్ తరహాలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి ప్రతిపాదనలు వెళ్లాయి. ఇందుకు కేంద్రం అంగీకరించి.. విశాఖ మెట్రో ప్రాజెక్టు పూర్తి అయితే ఆసియాలోనే పొడవైన డబుల్ డెక్కర్ మెట్రో ఏపీలోనే ఉండనుంది.

రూపుదిద్దుకుంటున్నాయి. ముఖ్యంగా ఏపీలో టీడీపీ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో మరో ముఖ్యమైన ప్రాజెక్టుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. విశాఖపట్నం, విజయవాడలో మెట్రో రైల్ ప్రాజెక్టులు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే విశాఖపట్నం మెట్రోను డబుల్ డెక్కర్ తరహాలో నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. డబుల్ డెక్కర్ మెట్రో నిర్మాణం ద్వారా ట్రాఫిక్ రద్దీ సమస్య పరిష్కారమవుతుందని ప్రభుత్వం ఆలోచన. అందుకనే విశాఖ మెట్రోలో మధురవాడ నుంచి తాటిచెట్లపాలెం వరకు.. గాజువాక నుంచి స్టీల్‌ప్లాంట్ వరకూ డబుల్ డెక్కర్ తరహాలోనే మెట్రో నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు. డబుల్ డెక్కర్ తరహా మెట్రో అంటే.. కింద వాహనదారుల కోసం రోడ్డు ఉంటుంది. అలాగే దానిపై ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఆపైన మెట్రో రైల్ కోసం మెట్రో ట్రాక్ ఏర్పాటు చేస్తారు. ప్రతిపాదనల ప్రకారం డబుల్ డెక్కర్ తరహాలో మెట్రో రైల్ నిర్మాణం పూర్తై అందుబాటులోకి వస్తే ఆసియాలోనే పొడవైన మెట్రో డబుల్ డెక్కరుగా విశాఖ మెట్రో గుర్తింపు పొందనుంది. మనదేశంలో ఇప్పటి వరకూ నాగపూర్, బెంగళూరు, చెన్నై మెట్రోలలో కొంత మేర ఇలా నిర్మించారు. నగరీకరణ కారణంగా నగరాల్లో జనాభా పెరుగుదల, అందుకు అనుగుణంగా వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఇలాంటి డబుల్ డెక్కర్ మెట్రో నిర్మాణాలను ప్రతిపాదిస్తున్నారు.

నాగ్‌పూర్ మెట్రో ప్రస్తుతం ఆసియా ఖండంలోనే పొడవైన మెట్రో డబుల్ డెక్కర్‌గా ఉంది. విశాఖ మెట్రో అందుబాటులోకి వస్తే ఈ ఘనతను విశాఖపట్నం మెట్రో సొంతం చేసుకుంటుంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి.. విశాఖ మెట్రో డబుల్ డెక్కర్ పూర్తయితే.. అద్భుత ప్రాజెక్టు అవుతుందని నిపుణులు చెప్తున్నారు. మరోవైపు విశాఖ మెట్రో ప్రాజెక్టును మొత్తం 140.13 కి.మీ. పొడవుతో నిర్మించాలని ప్రతిపాదించారు. మొదటి దశలో 46.23 కి.మీ. మేర మెట్రో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనున్నారు. ఇందులో 20.07 కి.మీ మేరకు డబుల్ డెక్కర్ మెట్రో నిర్మించనున్నారు. ఇక ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 11,498 కోట్లుగా ఉంది.



# 5-15 ఏళ్ల వారికి ఫ్రీగా,

కంటి సమస్యలతో బాధపడుతున్న ఏపీ విద్యార్థులకు మంత్రి సత్య కుమార్ గుడ్‌న్యూస్ చెప్పారు. 5-15 ఏళ్ల వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించటంతో పాటుగా.. ఫ్రీగానే అద్దాలు కూడా అందజేస్తామన్నారు. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 45 ఏళ్లు నిండిన గ్రామీణ ప్రజలందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు.

ఏపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. తాజాగా.. విద్యార్థులకు మరో గుడ్‌న్యూస్ చెప్పింది. తర్వలో రాష్ట్రవ్యాప్తంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ వెల్లడించారు. 45 ఏళ్లు నిండిన గ్రామీణ ప్రజలందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

త్వరలోనే ఏపీ వ్యాప్తంగా 5-15 ఏళ్ల విద్యార్థులకు టెస్టులు నిర్వహించి 90 వేల కళ్లద్దాల పంపిణీ చేస్తామన్నారు. ఒక్క రూపాయి భారం మోపకుండా ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ మేరకు కార్యచరణ రూపొందించాలని అధికారులను మంత్రి సత్య కుమార్ ఆదేశించారు. నేత్రదానంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

ఇక ఏపీలోని దివ్యాంగ విద్యార్థులకు మరో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి గుడ్‌న్యూస్ చెప్పారు. వారికి ప్రతినెలా పింఛన్‌ను నేరుగా అకౌంట్లలోనే జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విశాఖలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ఆయన.. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోనే అంధ విద్యార్థులకు బ్రెయిలీ లిపి పుస్తకాలను అందిస్తామని చెప్పారు. దివ్యాంగుల కోసం వైజాగ్‌లో 20 ఎకరాల్లో రూ.200 కోట్లతో స్టేడియం నిర్మించనున్నట్లు తెలిపారు.

జూన్‌లో తల్లికి వందనం పథకం ఇక తల్లికి వందనం పథకం కింద విద్యార్థులకు ఏటా రూ.15 వేల ఆర్థిక సహాయం అందించేందుకు ఇటీవల ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకం కింద ఇంట్లో చదువుకునే ప్రతి విద్యార్థికీ ఏటా రూ.15 వేలు అందజేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అర్హులైన ప్రతి విద్యార్థికీ ఈ సాయాన్ని అందజేస్తామని సర్కార్ వెల్లడించింది. ఈ పథకం 2025 అకడమిక్ సంవత్సరం నుంచి అమలులోకి రానున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జూన్ నుంచి ఈ పథకం అమలులోకి వచ్చే ఛాన్స్ ఉంది. గత వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పేరుతో ఇంట్లో ఒక విద్యార్థికి మాత్రమే తల్లుల ఖాతాలో రూ.10 వేలు జమ చేసేది. అయితే ఆ మొత్తాన్ని రూ.15 వేలకు పెంచుతూ కూటమి నేతలు హామీ ఇచ్చారు.

# పీఏ జగదీష్ వివాదం.. వంగలపూడి అనిత ఆసక్తికర వ్యాఖ్యలు

పీఏ సంధు జగదీష్ వ్యవహారంపై ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ఆదివారం విశాఖపట్నం సెంట్రల్ జైలును వంగలపూడి అనిత సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అనిత.. వైసీపీ హయాంలో శాంతిభద్రతలను గాలికి వదిలేశారని విమర్శించారు. విశాఖ సెంట్రల్ జైలులో గంజాయి వాడుతున్నారనే ఆరోపణలు వచ్చాయన్న ఆమె.. విశాఖ సెంట్రల్ జైలులో జరుగుతున్న ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామన్నారు. ఇప్పటికే కొంత మంది అధికారులపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పీఏ జగదీష్‌ను పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించానని.. తీరు మారకపోవటంతో తీసేసినట్లు చెప్పారు.



పీఏ జగదీష్ వివాదంపై ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. తన వద్ద ప్రైవేట్ పీఏగా పనిచేస్తున్న జగదీష్ గురించి పలు ఆరోపణలు తన దృష్టికి వచ్చాయన్న వంగలపూడి అనిత.. వీటిపై తన పీఏను రెండుసార్లు హెచ్చరించాన న్నారు. అయినా కూడా పద్ధతి మార్చుకోకపోవటంతో తీసేశానని అన్నారు. తెలుగుదేశం పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువస్తు న్నారని తెలిస్తే.. సొంత పిల్లలను కూడా పక్కన పెడతానని వంగలపూడి అనిత స్పష్టం చేశారు. విశాఖపట్నం సెంట్రల్ జైలును వంగలపూడి అనిత సందర్శించారు. జైల్లో ఇటీవలి కాలంలో జరుగుతున్న ఘటనలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు.

విశాఖపట్నం సెంట్రల్ జైలులో గంజాయి సరఫరా వార్తలు వచ్చాయన్న వంగలపూడి అనిత.. దీనిపై విచారణ జరిపి కొంతమందిని సస్పెండ్ చేశామన్నారు. ఇక ఖైదీల వద్ద సెల్ ఫోన్లు దొరకడం గురించి కూడా దర్యాప్తు చేస్తున్నామన్నారు. దొరికిన సెల్ ఫోన్లు ఎవరివనే దానిపై దర్యాప్తు జరుపుతున్నామని వంగలపూడి అనిత తెలిపారు. కొంతమంది రౌడీ షీటర్లు బయటకు వచ్చి.. మళ్లీ జైలుకు తిరిగి వచ్చే సమయంలో గంజాయిని తీసుకొస్తున్నట్లు మంత్రి అనుమానం వ్యక్తం చేశారు.

మరోవైపు సంధు జగదీష్ వంగలపూడి అనిత వద్ద సుమారు పదేళ్లుగా ప్రైవేట్ పీఏగా పనిచేస్తున్నారు. బదిలీలు, పోస్టింగులు, సిఫార్సుల కోసం అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారని సంధు జగదీష్ మీద ఆరోపణలు వచ్చాయి. ఆయన వ్యవహార శైలి, ప్రవర్తనపైనా విమర్శలు వచ్చాయి. వంగలపూడి అనితను కలవడానికి వచ్చేవారిపట్ల ఆయన వ్యవహార శైలిపై టీడీపీ క్యాడర్ సైతం అసంతృప్తి వ్యక్తం చేసింది. అలాగే తిరుమల శ్రీవారి సిఫార్సు దర్శనాల విషయంలో సంధు జగదీష్ మీద ఆరోపణలు ఉన్నాయి. వీటితో పాటుగా పేకాట శిబిరాలు నడిపిస్తున్నారంటూ ఆరోపణలు వచ్చాయి. మద్యం దుకాణాల్లోనూ ఆయనకు వాటాలున్నాయంటూ వార్తలు వచ్చాయి. అయితే ఇన్ని ఆరోపణలు వచ్చినప్పటికీ వంగలపూడి అనిత సంధు జగదీష్‌పై చర్యలు తీసుకోలేదు. అయితే సంధు జగదీష్ వ్యవహారం ప్రభుత్వ పెద్దల వరకూ చేరడంతోనే సంధు జగదీష్‌ను ప్రైవేట్ పీఏ పదవి నుంచి తప్పించినట్లు తెలిసింది. సంధు జగదీష్‌ను పద్ధతి మార్చుకోవాలని ఒకట్రెండు సార్లు చెప్పానని.. అయినా కూడా తీరు మార్చుకోకపోవటంతో పదవి నుంచి తీసేసినట్లు వంగలపూడి అనిత చెప్తున్నారు.

# గోవా బీచ్‌లో మరో ఏపీ యువకుడి శవం..

బెంగళూరులో ఉద్యోగం చేస్తోన్న మాజీ జవాన్ కుమారుడు

గోవాలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మరో యువకుడు అనుమానాస్పద్ రీతిలో శవమై తేలాడు. రెండు రోజుల కిందట తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన యువకుడు అక్కడ హత్యకు గురైన విషయం తెలిసిందే. తాజాగా, ప్రకాశం జిల్లాకి చెందిన యువకుడు మృతిచెందిన ఘటన శనివారం రాత్రి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం....

ప్రకాశం జిల్లాలోని వెలిగండ్ల మండలం కొట్టాలపల్లికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి విజయకుమార్ కనిగిరిలో నివాసం ఉంటున్నారు. ఆయన కుమారుడు దినకర్ (34) బెంగళూరులోని ఓ ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. దినకర్ మూడు రోజుల కిందట పని నిమిత్తం గోవాకు వెళ్లాడు. అక్కడి ఏం జరిగిందో తెలియదుగానీ బీచ్‌లో అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. అతడ్ని స్థానిక పోలీసులు శుక్రవారం గుర్తించారు. ఆధార్ కార్డు వివరాల ఆధారంగా వెలిగండ్ల ఎస్సైకి మధుసూదన్‌రావుకు గోవా పోలీసులు సమాచారం ఇచ్చారు. అనంతరం తండ్రి విజయ్ కుమార్, బంధువులకు ఆయన ద్వారా విషయం తెలిసింది. దీంతో కుటుంబసభ్యులు వెంటనే గోవాకు బయలుదేరి వెళ్లారు. యువకుడి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనపై గోవా పోలీసులు అమానాస్పద మృతి కేసు నమోదుచేశారు.

కొత్త ఏడాది వేడుకలను జరుపుకోడానికి తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ఎనిమిది మంది యువకులు డిసెంబర్ 29న గోవాకు వెళ్లారు. కలంగుటే బీచ్‌లోని మెరీనాషాక్ దగ్గర డిసెంబరు 31న అర్ధరాత్రి ఫుడ్ ఆర్డర్ విషయంలో హెూటల్ సిబ్బంది, యువకులు మధ్య జరిగిన వాగ్వాదం ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో హెూటల్ సిబ్బంది వారిపై కర్రలతో దాడి చేశారు. దీంతో రవితేజ అనే వ్మి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన కేసు నమోదుచేసి.. నిందితులను అరెస్ట్ చేసినట్టు నార్త్ గోవా ఎస్పీ అక్షత్ కౌశల్ వెల్లడించారు. హెూటల్ యజమాని నేపాల్‌కు చెందిన అగ్నెల్ సిల్వేరా, అతని కుమారుడు ఘబర్ట్ సిల్వేరియా, సిబ్బంది అనిల్ బిస్తా, సమల్ సునార్ల అదుపులోకి తీసుకున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ప్రత్యేక విమానంలో తాడేపల్లిగూడెంకు తరలించారు.

ఇటీవల గోవాలో స్వదేశీ పర్యటకుల పట్ల స్థానిక వ్యాపారులు, రెస్టారెంట్ యజమానులు దారుణంగా వ్యవహరిస్తున్నట్టు పలు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ ఘటనలు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. ఇక, వీరి వైఖరితోనే గోవాకు వెళ్లే స్వదేశీ టూరిస్ట్‌లు సంఖ్య పడిపోయింది. కొత్త ఏడాది సందర్భంగా గోవా వెలవెలబోయింది. దీనిపై సోషల్ మీడియాలోనూ చర్చ జరుగుతోంది. అలాగే, గోవా సీఎం సైతం దీనిపై ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం.



# నాకు మీ సపోర్ట్ కావాలి..

టాలీవుడ్ అగ్ర నిర్మాత నాగవంశీ అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం ఎక్స్ వేదికగా అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్నాడు. టాలీవుడ్ అగ్ర నిర్మాత నాగవంశీ అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం ఎక్స్ వేదికగా అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్నాడు. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. వాల్తేరు వీరయ్యతో 2023లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. ఇదిలావుంటే ఈ సినిమాలోని దబిడి దిబిడి సాంగ్‌పై నెట్టింటా ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీంతో మూవీపై కూడా నెగిటివ్ ట్రెండ్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై ఆసక్తి చూపించట్లేదు. ఇప్పటికే నందమూరి ఫ్యామిలీలో ఉన్న గొడవలతో బాలకృష్ణ, తారక్ దూరంగా ఉంటూ వస్తున్నారు. రీసెంట్‌గా దేవర సినిమా అప్పుడు కూడా బాలకృష్ణ ఎటువంటి రెస్పాన్స్ ఇవ్వకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీంతో బాలకృష్ణ డాకు మాహారాజ్‌ని టార్గెట్ చేస్తున్నారు తారక్ ఫ్యాన్స్.

అయితే ఈ వివాదం ముదురుతున్న నేపథ్యంలో మూవీకి సంబంధించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు నిర్మాత నాగ వంశీ. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం. అందరం ప్రశాంతంగా ఉండి మన సినిమా అతి పెద్ద బ్లాక్ బస్టర్ సక్సెస్ అవ్వటానికి ప్రయత్నిద్దాం. ప్రేమతో మీ నాగవంశీ అంటూ రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ట్విట్ వైరల్‌గా మారింది.





# ‘భగవంత్ కేసరి’ రీమేక్ కాదు..

గతేడాది గోట్ ‘ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్’ సినిమాతో హిట్ అందుకున్న తమిళ అగ్ర నటుడు దళపతి విజయ్ ప్రస్తుతం హెచ్. వినోద్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. గతేడాది గోట్ ‘ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్’ సినిమాతో హిట్ అందుకున్న తమిళ అగ్ర నటుడు దళపతి విజయ్ ప్రస్తుతం హెచ్. వినోద్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. దళపతి 69 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో పూజ హెగ్డే కథానాయికగా నటిస్తుండగా.. ప్రేమలు బ్యూటీ మమితా బైజు కీలక పాత్రలో నటించబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి గత కొన్ని రోజులుగా ఒక వార్త వైరల్ అవుతున్న విషయం తెలిసిందే.

టాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాలకృష్ణ భగవంత్ కేసరి సినిమాను దళపతి 69గా రీమేక్ చేస్తున్నట్లు.. ఇప్పటికే దీనికి సంబంధించిన తమిళం హక్కులను కూడా మేకర్స్ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఈ వార్తలపై దర్శకుడు హెచ్.వినోద్ క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా భగవంత్ కేసరి రీమేక్ కాదని.. ఇది ఒక ఒరిజినల్ కథ అని.. విజయ్‌కి ఈ చిత్రం పక్కా మాస్ కమర్షియల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ అవుతుందని తెలిపాడు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# కొత్త లుక్‌లో అల్లు అర్జున్..



సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌కి రెగ్యులర్ బెయిల్ లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నేడు నాంపల్లి కోర్టుకు హాజరైన బన్నీ బెయిల్ పత్రాలు సమర్పించారు.

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌కి రెగ్యులర్ బెయిల్ లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నేడు నాంపల్లి కోర్టుకు హాజరైన బన్నీ బెయిల్ పత్రాలు సమర్పించారు. న్యాయమూర్తి ముందు హాజరైన బన్నీ రూ.50 వేలు చొప్పున రెండు పూచీకత్తులకు సంబంధించిన పత్రాలను సమర్పించారు. అయితే బెయిల్ పత్రాలు సమర్పించడానికి వచ్చిన అల్లు అర్జున్ కొత్త లుక్‌తో దర్శనమిచ్చాడు. గత నాలుగు ఏండ్లుగా ‘పుష్ప 2’ సినిమా కోసమని గడ్డంతో పాటు జుట్టు పెంచిన అల్లు అర్జున్ తాజాగా అవి తీసేసి న్యూ లుక్‌తో దర్శనం ఇచ్చాడు. చాలా రోజులకు బన్నీ సాధారణ హెయిర్‌స్టైల్‌తో కనిపించడంతో ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్‌గా మారాయి. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన ‘పుష్ప 2’ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు అల్లు అర్జున్. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం రూ.1799 కోట్లకు పైగా గ్రాస్ వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం అల్లు అర్జున్ త్రివిక్రమ్‌తో సినిమా చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో జులాయి, సన్ ఆఫ్ సత్యమూర్తి, అలా వైకుంఠపురంలో సినిమాలు వచ్చాయి. దీంతో మరోసారి ఈ కాంబోలో సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

## నాంపల్లి కోర్టులో బెయిల్ పూచీకత్తు పత్రాలు సమర్పించిన అల్లు అర్జున్


సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌కి రెగ్యులర్ బెయిల్ లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నేడు నాంపల్లి కోర్టుకు హాజరైన బన్నీ బెయిల్ పత్రాలు సమర్పించారు. న్యాయమూర్తి ముందు హాజరైన బన్నీ రూ.50 వేలు చొప్పున రెండు పూచీకత్తులకు సంబంధించిన పత్రాలను సమర్పించారు. మరోవైపు రెండు నెలల పాటు ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలని న్యాయస్థానం అల్లు అర్జున్‌ని ఆదేశించింది. పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణమంటూ ఆయనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదుచేసి అరెస్టు చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో ఆయనను పోలీసులు చంచల్ గూడ జైలుకు తరలించారు. అయితే హైకోర్టు మధ్యంతర బెయిల్‌తో ఆయన విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో రెగ్యులర్ బెయిల్ కోసం అల్లు అర్జున్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ కేసుపై శుక్రవారం విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు అల్లుకి రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసింది.



# ‘ఆర్‌సీ16’ సెట్స్‌లో జాయిన్ అయిన మున్నాభయ్యా.!


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం రామ్ చరణ్ ‘ఉప్పెన’ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఆర్‌సీ16 అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం రామ్ చరణ్ ‘ఉప్పెన’ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఆర్‌సీ16 అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ స్టార్ట్ అవ్వగా.. మైసూర్‌లో రామ్ చరణ్‌పై కీలకమైన సన్నివేశాలు తెరకెక్కించారు మేకర్స్. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు ‘మీర్జాపూర్’ వెబ్ సిరీస్‌లో మున్నాభాయ్యగా నటించిన దివ్యేందు శర్మ నటిస్తున్నట్లు చిత్రబృందం ఇంతకుముందే ప్రకటించింది. ఇదిలావుంటే తాజాగా ఆర్‌సీ16 షూటింగ్ సెట్స్‌లో మున్నాభాయ్య జాయిన్ అయినట్లు తెలుస్తుంది. షూటింగ్ సెట్స్‌లో దివ్యేందు శర్మతో బుచ్చిబాబు దిగిన ఫొటోలను చిత్రబృందం తాజాగా పంచుకుంది. ఇందులో కమెడియన్ నవీన్ కూడా ఉన్నాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.

మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌లో కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా..జాన్వీ కపూర్ కథానాయికగా చేస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు.



# ఆసుపత్రిలో కియారా?

బాలీవుడ్ నటి కియారా అద్వానీ అనారోగ్యం కారణంగా ముంబైలోని ఆసుపత్రిలో చేరినట్లు ఉదయం నుంచి వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటి కియారా అద్వానీ అనారోగ్యం కారణంగా ముంబైలోని ఆసుపత్రిలో చేరినట్లు ఉదయం నుంచి వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను ఆమె ప్రతినిధి ఖండించారు. కియారా అద్వానీ ఏ ఆసుపత్రిలో చేరలేదని.. ఆమె ఆరోగ్యంగానే ఉందని బిజీ షెడ్యూల్ కారణంగా విశ్రాంతి తీసుకోవాలని అనుకుందని అంతే తప్ప సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు ఫేక్ అని తెలిపారు. కియారా అద్వానీ నటిస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. రామ్ చరణ్ కథానాయకుడిగా.. నటిస్తున్న ఈ సినిమాకు శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. దాదాపు 3 ఏండ్లకు పైగా షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది కియారా. రీసెంట్‌గా ఆరోగ్యం బాలేక గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఈవెంట్‌కి కూడా రాలేదు ఈ అమ్మడు. ముంబై ప్రమోషన్స్‌లో పాల్గొంటున్న ఈ అమ్మడు ప్రస్తుతం విశ్రాంతి తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. దిల్ రాజు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, నాజర్, ప్రకాష్ రాజ్, సునీల్, జయరామ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.





# నాన్నని తొలిసారి టీవీలో చూసి

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఉపాసన దంపతుల గారలపట్టి క్లీంకార తన నాన్నని తొలిసారి టీవీలో చూసి ఎగ్జైట్ అయ్యింది. ఈ విషయాన్ని ఉపాసన ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఉపాసన దంపతుల గారలపట్టి క్లీంకార తన నాన్నని తొలిసారి టీవీలో చూసి ఎగ్జైట్ అయ్యింది. ఈ విషయాన్ని ఉపాసన ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. రామ్ చరణ్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన ఆస్కార్ విన్నింగ్ చిత్రం ఆర్ఆర్ఆర్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మేకింగ్‌కి సంబంధించి రీసెంట్‌గా డాక్యుమెంటరీ రూపంలో తీసుకు వచ్చిన విషయం తెలిసిందే. ఆర్ఆర్ఆర్: బిహైండ్ బియాండ్ అంటూ ఈ డాక్యుమెంటరీ రాగా.. ప్రస్తుతం ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ డాక్యుమెంటరీని చూస్తున్న ఉపాసన అందులో రామ్ చరణ్ రావడంతో అక్కడే ఉన్న క్లీంకారను ఎవరని అడుగుతుంది. తొలిసారి నాన్నని టీవీలో చూడడంతో ఎగ్జైట్ అయ్యింది క్లీంకార. రామ్ చరణ్ నీ గురించి చాలా గర్వంగా ఉంది. గేమ్ చేంజర్ కోసం క్లీంకారతో పాటు మేము ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అంటూ ఉపాసన రాసుకోచ్చింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



# శ్రీవారిని దర్శించుకున్న జాన్వీ..

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ దర్శించుకుంది. అలనాటి అందాల తార శ్రీదేవి తనయ, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కు దైవభక్తి ఎక్కువన్న విషయం తెలిసిందే. ఖాళీ సమయం దొరుకుతే చాలు తిరుమలలో వాలిపోతుంటుంది. ముఖ్యంగా పుట్టినరోజు, సినిమా రిలీజ్‌లు, పండుగలు వంటి ప్రత్యేక సందర్భాల్లో వెంకన్న ఆశీస్సుల కోసం తిరుమల కొండకు వెళ్తుంటుంది. స్నేహితులు, బంధువులతో కలిసి ఏడుకొండలవాడిని దర్శించుకుంటుంది. తాజాగా ఇవాళ కూడా జాన్వీ వెంకన్నను దర్శించుకుంది. కొత్త ఏడాది సందర్భంగా స్నేహితుడు శిఖర్ పహారియా తో కలిసి శనివారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొంది. ఆలయానికి చేరుకున్న జాన్వీ కపూర్‌కు తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం సందర్భంగా జాన్వీ కపూర్ సంప్రదాయ లంగాఓనీలో ఎంతో అందంగా కనిపించింది. తిరుమల విజిట్‌కు సంబంధించిన ఫొటోలను జాన్వీ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. అందులో తిరుమల లడ్డూను తింటున్న ఫొటో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

# బ్రిటిష్ అకాడమీ అవార్డులకి నామినేట్ అయిన భారతీయ చిత్రం



భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన ‘ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్’ చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్ట్‌వల్స్‌లో సత్తాచాటిన విషయం తెలిసిందే.

భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన ‘ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్’ చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్ట్‌వల్స్‌లో సత్తాచాటిన విషయం తెలిసిందే. ఇప్పటికే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌తో పాటు గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయిన ఈ చిత్రం తాజాగా బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) అవార్డులలో కూడా సత్తా చాటింది. బాఫ్టా 2025లో ఉత్తమ దర్శకుడి విభాగంతో పాటు బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ ఫిల్మ్ నాట్ ఇన్ ఇంగ్లీష్ విభాగాల్లో ఈ చిత్రం నామినేట్ అయ్యింది. ఈ విషయాన్ని బాఫ్టా అధికారికంగా ప్రకటించింది. విజేతల జాబితాను ఈ నెల 15న వెల్లడించనున్నారు అకాడమీ నిర్వాహకులు. ముంబయి నర్సింగ్ హెూమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గతేడాది జరిగిన ప్రతిష్మాత్మక 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక గ్రాండ్ ప్రిక్స్ అవార్డును గెలుచుకుంది. మరోవైపు ఈ సినిమాను చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రశంస లు కురిపించాడు. మరోవైపు ఈ చిత్రం డిస్నీ ం హాట్ స్టార్ వేదికగా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది.



# ఎటెళ్లాలో అర్థంకాక..?

ఈ ముద్దుగుమ్మ ఇటీవలే ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధిం చిన అగ్రిమెంట్‌లో సంతకం చేసింది. తమ సినిమా పూర్తయ్యేంతవరకు మరో సినిమా చేయకూడదని ఒప్పందం సారాంశం. కథానాయిక రుక్మిణి వసంత్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి శాండిల్‌వుడ్‌లో బాగా హల్‌చల్ చేస్తున్నది. వివరాల్లో కెళ్తే.. ఈ ముద్దుగుమ్మ ఇటీవలే ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధించిన అగ్రిమెంట్‌లో సంతకం చేసింది. తమ సినిమా పూర్తయ్యేంతవరకు మరో సినిమా చేయకూడదని ఒప్పందం సారాంశం. ఇదిలావుంటే.. దీనికంటే ముందే ‘కాంతార-2’కు కూడా సైన్ చేసింది. ఈ సినిమా అయ్యేంతవరకూ మరో సినిమా చేయకూడదని రిషబ్‌శెట్టి ఒప్పందం. దానిక్కూడా ఓకే అనేసి, అడ్వాన్స్ అందుకుంది. ఈ రెండు సినిమాలకే కాక, చిన్నాచితకా సినిమాలక్కూడా ఓకే చెప్పిందట. ఈ సినిమాలన్నీ ఈ ఏడాదే షూటింగ్స్ జరుపుకోనున్నాయి. దాంతో తీసుకున్న డబ్బుల్ని వెనక్కి ఇవ్వలేక, ఎటెళ్లాలో అర్థం కాక, బోనులో చిక్కుకున్న ఎలుకలా ఉక్కిరిబిక్కిరి అవుతున్నదట ఈ అందాల భామ. ఓ ప్లానింగ్ లేకుండా అగ్రిమెంట్లపై సంతకాలు చేసినందుకు అటు ప్రశాంత్‌నీల్, ఇటు రిషబ్‌శెట్టి ఈ ముద్దుగుమ్మపై కోపంగా ఉన్నారట. మరి ఈ సమస్యల నుంచి రుక్మిణి ఎలా బయటపడుతుందో చూడాలి.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.